News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :308 | ఖమ్మం | శుక్రవారం డిసెంబర్ 19, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ముట్టడి.. కట్టడి!

## నాంపల్లిలో కాంగ్రెస్ X బీజేపీ




- బీజేపీ ఆఫీసుకు నిరసన కారులు.. అడ్డుకున్న పోలీసులు
- బారికేడ్లు ఎక్కి కర్రలు పట్టుకొని బీజేపీ కార్యకర్తల నినాదాలు
- కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు
- కరీంనగర్లో బండి ఇంటి ముట్టడికి కాంగ్రెస్ యత్నం
- ఆదిలాబాద్, భువనగిరిలోనూ కాంగ్రెస్ నేతల అరెస్ట్
- రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనలు
- నేషనల్ హెరాల్డ్ వ్యవహారంలో తప్పుడు కేసు పెట్టారని ఆరోపణ
- సోనియా, రాహుల్ కు బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్

తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ ఆఫీసుల దగ్గర ఉద్రిక్తత నెలకొంది. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా బీజేపీ ఆఫీసుల ముట్టడికి కాంగ్రెస్ పిలుపునివ్వడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలో వరంగల్ జిల్లా ధర్మారంలోని బీజేపీ ఆఫీసును ముట్టడించేందుకు కాంగ్రెస్ శ్రేణులు వెళ్లిన క్రమంలో అడ్డుకునేందుకు ప్రయత్నించారు బీజేపీ కార్యకర్తలు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట నెలకొంది. ఇరువర్గాలు పూటపోటీగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో భారీగా మోహరించారు పోలీసులు.మరిన్ని కనుగొనండిరాజకీయ విశ్లేషణసినిమా టిక్కెట్లుక్రైమ్ వార్తలుమీడియా శిక్షణా కోర్సులుఆస్ట్రేలియా క్రికెట్హైదరాబాద్ సిటీ టూర్స్రాష్ట్ర అభివృద్ధి పథకాలుతెలంగాణ పెట్టుబడులుక్రికెట్ మ్యాచ్ టిక్కెట్లుక్రికెట్ లైవ్రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా టెన్షన్ వాతావరణం నెలకొంది. సిరిసిల్లలోని బీజేపీ ఆఫీసును ముట్టడించేందుకు ప్రయత్నించారు కాంగ్రెస్ శ్రేణులు. ఈ క్రమంలో బిల్డింగ్ పై నుండి కాంగ్రెస్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు బీజేపీ కార్యకర్తలు. ఇరువర్గాలు పోటాపోటీగా ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అధినేతలు సోనియా, రాహుల్ గాంధీ పై ఈడి కేసులను కోర్టు తప్పు పట్టిన క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగా సిరిసిల్ల ధర్నాకు దిగారు కాంగ్రెస్ శ్రేణులు.సిరిసిల్ల లోని బిజెపి కార్యాలయం ముందు ధర్నా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సమక్షంలో భారీగా తరలివచ్చారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అప్పటికే అక్కడికి చేరుకున్న బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకున్నారు. బీజేపీ ఆఫీసు ముందు వేసిన టెంట్ ను తొలగించారు పోలీసులు.



# 8335 పంచాయతీల్లో కాంగ్రెస్ ఘన విజయం

## 94 అసెంబ్లీ సెగ్మెంట్లకు 87 చోట్ల కాంగ్రెస్ విజయం

- ఆరు సెగ్మెంట్లలో బీఆర్ఎస్, ముధోల్లో బీజేపీ ఆధిక్యం
- ఈ ఎన్నికల ఫలితాలు మా పాలనకు రెఫరెండం
- బీజేపీ, బీఆర్ఎస్ కూటమిగా గెలిచింది 33% పంచాయతీలే
- కాంగ్రెస్ 66%, కమ్యూనిస్టులు, ఇతరులకు 1% గ్రామాలు
- ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రశాంతంగా ఎన్నికలు 04 మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వివరాలు 2లో..

## నాంపల్లి సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపు



- గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెసేజ్
- జడ్జిలు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులను బయటకు పంపించి తనిఖీలు చేపట్టిన పోలీసులు
- బెదిరింపుకు పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు సైబర్ పోలీసుల యత్నం

వివరాలు 2లో..

## ఒమన్‌తో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

సెపాపై వాణిజ్య మంత్రుల సంతకాలు

ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పౌర పురస్కారం



మస్కట్: వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్, ఒమన్ కీలక ముందడుగు వేశాయి. చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై గురువారం సంతకాలు చేశాయి. ఉభయ దేశాల వృద్ధికి ఇది అనేక అవకాశాలు కల్పిస్తుందని ఒమన్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు.

వివరాలు 2లో..

## సీఎం రేవంత్‌తో ఆర్బీఐ గవర్నర్ భేటీ... తెలంగాణ ఆర్థిక విధానాలపై ప్రశంసలు

- విద్యుత్ రంగ సంస్కరణలను వివరించిన ముఖ్యమంత్రి
- బడ్స్ చట్టం నోటిఫై చేయాలని కోరిన ఆర్బీఐ గవర్నర్
- దేశ ఆర్థిక వృద్ధిపై ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు



భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలను ఆయన ప్రశంసించారు. ఆర్బీఐ బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు

వివరాలు 2లో..

## రాసి పెట్టుకోండి రేవంత్‌రెడ్డి.. నా గుండెలో ఉండేది కేసీఆరే..

ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందన



"అనేక సార్లు చెప్పా.. మళ్లీ చెబుతున్నా.. రాసి పెట్టుకోండి రేవంత్‌రెడ్డి.. ఎప్పటికైనా నా గుండెల్లో ఉండేది కేసీఆరే. నా చేతిలో ఉండేది గులాబీ జెండానే" అని భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. తనపై గురువారం ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఒక ప్రకటనలో స్పందించారు. "పంచాయతీ ఎన్నికల ఫలితాలు చూసిన రేవంత్‌రెడ్డికి అసహనం

వివరాలు 2లో..

# జీ రామ్ జీ బిల్లుకు ఆమోదం

లోక్‌సభ సమ్మతించిన గంటల్లోనే రాజ్యసభలోనూ..

అర్ధరాత్రి వరకు కొనసాగిన ఎగువసభ

ప్రతుల్ని చించి లోక్‌సభలో విపక్షాల నిరసన



దిల్లీ: గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైనవారికి ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. గురువారం సాయంత్రం లోక్‌సభ ఆమోదించి,

వివరాలు 2లో..



## ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతాం: ఖర్గే

బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలు నిరసన తెలిపాయి. గాంధీ విగ్రహం నుంచి మకర ద్వారం వరకు విపక్ష ఎంపీలు ర్యాలీ చేశారు. ఇందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, ఎంపీలు- కేసీ వేణుగోపాల్, కనిమ్మొళి, టి.ఆర్.బాలు, ఎ.రాజా తదితరులు పాల్గొన్నారు. బిల్లును స్థాయీసంఘానికి పంపాలని డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీని మోదీ ప్రభుత్వం అవమానించడమే కాకుండా, పనిహక్కును కూడా అణచివేసిందని ఖర్గే ఆరోపించారు. ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడతామని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## వాయుసేనను కొనియాడిన రాజ్‌నాథ్



దిల్లీ: ఆపరేషన్ సిందూర్ భారత సైనిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని పలు ఉగ్ర స్థావరాలపై దాడి అనంతరం పాక్ బాధ్యతారహితంగా స్పందించిందని, అందుకు భారత వాయుసేన దీటుగా సమాధానం ఇచ్చిందని ఆయన అన్నారు. వాయుసేన అత్యున్నత స్థాయి కమాండర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ మాటలన్నారు. భారత వాయుసేన సాంకేతికంగా ముందంజలో ఉందని.. ఆత్మస్థైర్యం,

వివరాలు 2లో..

# 8335 పంచాయతీల్లో కాంగ్రెస్ ఘన విజయం

హైదరాబాద్: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంత్రులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించారని చెప్పారు. కష్టపడిన కార్యకర్తలకు, ఆశీర్వదించిన ప్రజలకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుత విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. రెండేళ్ల తర్వాత ప్రజల్లోకి వెళితే సంపూర్ణంగా ఆశీర్వదించారని, 12 వేల 702 పంచాయతీల్లో 7 వేల 527 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 66 శాతం ఫలితాలను

కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. దీ=హా, దీజ్రీ కూటమి కట్టి పంచాయతీల్లో పోటీ చేశాయని సీఎం చెప్పారు. రెండు పార్టీలు కలిపి 33 శాతం మాత్రమే సాధించాయని ఎద్దేవా చేశారు.పంచాయతీ ఫలితాలు రెండేళ్ల ప్రజా పాలనకు ప్రతిఫలం అని సీఎం రేవంత్ చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో 808 మంది కాంగ్రెస్ రెబల్స్ గెలిచారని సీఎం పేర్కొన్నారు. ఓవరాల్‌గా కాంగ్రెస్ పార్టీ 8 వేల 335 సర్పంచులు గెలిచిందని సీఎం హర్షం వ్యక్తం చేశారు.

పంచాయతీ లెక్కలతో చూసుకుంటే 94 సెగ్మెంట్లలో జరిగిన ఎన్నికల్లో 87 అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ లీడ్‌లో ఉందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దీ=హా 6, దీజ్రీ ఒక సెగ్మెంట్‌లోనే లీడ్ సాధించాయని చెప్పారు. 2029లో టూ థర్డ్ మెజార్టీతో తిరిగి అధికారంలోకి వస్తామని సీఎం రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్‌తో ఆర్బీఐ గవర్నర్ భేటీ...
# తెలంగాణ ఆర్థిక విధానాలపై ప్రశంసలు

- మొదటి పేజి తరువాయి
హైదరాబాద్ వచ్చిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆర్బీఐ గవర్నర్‌కు వివరించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వెల్లడించింది. ముఖ్యంగా విద్యుత్ రంగంలో చేపడుతున్న సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటు ప్రతిపాదన, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను సీఎం ప్రముఖంగా ప్రస్తావించారు.ఈ సందర్భంగా, అనియంత్రిత డిపాజిట్ స్కీమ్‌ల నిషేధ (బడ్స్) చట్టాన్ని రాష్ట్రంలో నోటిఫై

చేయాలని ముఖ్యమంత్రిని ఆర్బీఐ గవర్నర్ కోరారు. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యూఎల్ఐ), ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల వద్ద క్లెయిమ్ చేయని డిపాజిట్లపై ఆర్బీఐ చేపడుతున్న ప్రచారం గురించి కూడా ఆయన వివరించారు. రాష్ట్రం మరిన్ని సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా వృద్ధి చెందుతున్నందున, ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నందున వడ్డీ రేట్లు చాలా కాలం పాటు తక్కువగానే ఉండే అవకాశం ఉందని బుధవారం

గవర్నర్ వ్యాఖ్యానించినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ (ఎఫ్‌టీ) తన కథనంలో పేర్కొంది. యూరోపియన్ యూనియన్ (ఈయూ), అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదిరితే దేశ ఆర్థిక వృద్ధి ఆర్బీఐ అంచనాలను మించిపోవచ్చని ఆయన చెప్పినట్లు ఆ కథనం వెల్లడించింది. ముఖ్యంగా అమెరికాతో ఒప్పందం వల్ల వృద్ధి రేటు అర శాతం పెరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు.

# జీ రామ్ జీ బిల్లుకు ఆమోదం

- మొదటి పేజి తరువాయి
కొన్ని గంటల్లోనే పంపిన బిల్లుకు ఎగువసభ అర్ధరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఆ తర్వాత వాయిదా పడింది. సుదీర్ఘంగా సభ కొనసాగడం విశేషం. తగినంత సమయం ఇవ్వకుండా హడావుడిగా బిల్లులకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమంటూ విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. అర్ధరాత్రి 12.40 సమయంలో సంవిధాన్ సదన్ వెలుపల ధర్నాకు దిగాయి. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' (ఎంజీనరేగా) చట్టాన్ని రద్దుచేసి దీనిని తీసుకురావడంపై విపక్షాలు ఉభయసభల్లోనూ మరోసారి నిరసన తెలిపాయి. లోక్‌సభలో స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి బిల్లు ప్రతుల్ని చించి విసిరేశాయి. బిల్లు ఆమోదం పొందిన తర్వాత సభ శుక్రవారానికి వాయిదా పడింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు అది చివరిరోజు. 8 గంటలపాటు లోక్‌సభలో, 5గంటలసేపు రాజ్యసభలో జరిగిన చర్చకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సమాధానమిచ్చారు. మునుపటి పథకంలో లోపాలు సరిచేయడానికి మార్పులు తప్పనిసరి అయ్యాయని స్పష్టంచేశారు.

**శాశ్వత ఆస్తులు సమకూర్చడమే ధ్యేయం**

రూ.10-11 లక్షల కోట్లను కేవలం కూలీలకిచ్చే వేతనాలపై ఖర్చుపెట్టడం కాకుండా శాశ్వత ఆస్తుల్ని సమకూర్చాలనే ఉద్దేశంతో, ఎంతో లోతుగా చర్చించాకే బిల్లు తయారుచేశామని చౌహాన్ వివరించారు. గ్రామాల్లో పూర్తిస్థాయి అభివృద్ధి జరగాలనేదే తమ ఉద్దేశమని చెప్పారు. గాంధీ ఆదర్శాలను అనేకసార్లు కాంగ్రెస్సే చంపేసిందని, రాజకీయ లబ్ధి కోసమే ఆయన పేరును వాడుకుందని విమర్శించారు. జేపీసీ వేయాలన్న డిమాండును స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. బుధవారం అర్ధరాత్రి 1.30 వరకు సభలో చర్చ జరిగిందని, అన్ని పార్టీల నుంచి 98 మంది మాట్లాడింది విన్నామని చెప్పారు. లోక్‌సభ ఆమోదించిన జీ రామ్ జీ బిల్లును మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వెంటనే రాజ్యసభలో ప్రవేశపెట్టారు. అధ్యయనానికైనా సమయం ఇవ్వకపోవడాన్ని విపక్షసభ్యులు తప్పుబట్టారు.

**అణుఇంధన బిల్లుకు రాజ్యసభ ఆమోదం**

పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు భాగస్వామ్యానికి వీలు కల్పించే 'శాంతి' బిల్లు పార్లమెంటు ఆమోదం పొందింది. గురువారం రాజ్యసభ దీనికి పచ్చజెండా చూపించింది. లోక్‌సభ బుధవారమే దీనిని ఆమోదించిన విషయం తెలిసిందే. బిల్లుపై చర్చకు అణుఇంధన శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బదులిచ్చారు. రోజంతా నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా జరిగేందుకు అణు ఇంధనం నమ్మదగ్గదని, ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల్లో అలాంటిది లేదని ఆయన చెప్పారు. భద్రతపరమైన వ్యవస్థల్లో ఎలాంటి రాజీ పడబోమని హామీ ఇచ్చారు. అణుధార్మికత పరంగా భయాలను తోసిపుచ్చారు. జవాబుదారీతనం సంబంధిత నిబంధనల్ని నీరుగార్చారంటూ పలువురు విపక్ష సభ్యులు అభ్యంతరం తెలిపారు. సమగ్ర పరిశీలనకు బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగాన్ని పణంగా పెట్టి ప్రైవేటువారిని ప్రోత్సహించవద్దని, దేశీయ సంస్థలకు చేయూతనివ్వాలని జైరాం రమేశ్ (కాంగ్రెస్) సూచించారు. ప్రభుత్వంపై ఎన్ని వత్తిళ్లున్నా నిర్బంధంగా బిల్లును ప్రవేశపెట్టకూడదని అన్నారు. శాంతి బిల్లు వెనుక అదృశ్య శక్తులు ఉన్నాయని మరికొందరు సభ్యులు విమర్శించారు. పెట్టుబడుల్ని ఆకట్టుకుని, భవిష్య తరాలకు అణు ఇంధనాన్ని ఇచ్చేందుకు బిల్లు ఎంతో కీలకమని హర్షవర్ధన్ శ్రింగ్లా (భాజపా) చెప్పారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అవసరమైన రూ.19లక్షల కోట్ల పెట్టుబడుల కోసం ప్రైవేటురంగ చేయూత అవసరమేనని సమర్థించారు. ఇది జవాబుదారీతనంతో కూడిన భాగస్వామ్యమే తప్పిస్తే ప్రైవేటీకరణ కాదని స్పష్టంచేశారు. సభ్యురాలు సుధామూర్తి కూడా దీనికి మద్దతు పలికారు.

'శాంతి' బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించడం గొప్ప పరిమాణమని, ప్రైవేటురంగ పెట్టుబడులకు గొప్ప అవకాశాలు లభిస్తాయని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఒమన్‌తో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- మొదటి పేజి తరువాయి
ఆ దేశ సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్‌తో ఆయన భేటీ అయ్యారు. రక్షణ, భద్రత, వాణిజ్యం-పెట్టుబడులు, ఇంధనం, వ్యవసాయం, సాంకేతికత, సంస్కృతి, ప్రజా సంబంధాల వంటి రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై వారిద్దరూ చర్చించారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి విశేష కృషి చేసినందుకుగాను మోదీకి ఒమన్ అత్యున్నత పౌర పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ అందజేశారు. ఒమన్‌లోని భారత సంతతి ప్రజలు, విద్యార్థులతో మస్కట్‌లో మోదీ ప్రత్యేకంగా సంభాషించారు. భారత్ గొప్ప లక్ష్యాలను విధించుకుంటోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వాటిని సాధించేందుకు పెద్ద, సత్వర నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోందని తెలిపారు

మూడు దేశాల (జోర్డాన్, ఇథియోపియా, ఒమన్) పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ గురువారం రాత్రి స్వదేశానికి తిరిగొచ్చారు.

**ఆర్థిక డీఎన్ఏను మార్చుకున్నాం**

'సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సెపా)' పేరుతో కుదుర్చుకున్న ఎఫ్‌టీఏపై ప్రధాని మోదీ, సుల్తాన్ హైథమ్‌ల సమక్షంలో భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ఒమన్ వాణిజ్య మంత్రి కయిస్ బిన్ మొహమ్మద్ అల్ యూసెఫ్ సంతకాలు చేశారు. ద్వైపాక్షిక సంబంధాలకు ఇది కొత్త విశ్వాసాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుందని 'భారత్-ఒమన్ వాణిజ్య వేదిక' సదస్సులో ప్రసంగిస్తూ మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో దిల్లీ తన విధానాలనే కాకుండా, ఆర్థిక డీఎన్ఏను కూడా మార్చుకుందని ప్రధాని వ్యాఖ్యానించారు.

# నాంపల్లి సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపు

హైదరాబాద్ నగరంలోని నాంపల్లి సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. మధ్యాహ్నం రెండు గంటలకు కోర్టు ప్రాంగణంలో బాంబు పేలుతుందని ఆ సందేశంలో పేర్కొన్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులను కోర్టు నుంచి బయటకు పంపించి, బాంబు నిర్వీర్య దళాలతో తనిఖీలు చేపట్టారు

.కోర్టు లోపల, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చిన ఈ బెదిరింపు సందేశంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోర్టు ప్రాంగణంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## వాయుసేనను కొనియాడిన రాజ్‌నాథ్

- మొదటి పేజి తరువాయి
వ్యూహాత్మకతల్లో అగ్రభాగాన నిలిచిందని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడంలో వాయుసేన చూపిన కచ్చితత్వాన్ని, వేగాన్ని కొనియాడారు. శత్రువుల బలాలు-బలహీనతలపై అవగాహన ఉండటం విజయ సాధనకు బాటలు వేస్తుందన్నారు. త్రివిధ దళాల సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ ఉదాహరణగా నిలిచిందన్నారు.

## రాసి పెట్టుకోండి రేవంత్‌రెడ్డి..
## నా గుండెలో ఉండేది కేసీఆరే..

- మొదటి పేజి తరువాయి
పరాకాష్ఠకు చేరింది. రోజురోజుకీ పరిస్థితులు చేజారిపోతున్నాయనే సత్యం జీర్ణం కాక.. సీఎం ఇష్టానుసారంగా మాట్లాడారు. త్వరలోనే పతనం తప్పదనే సంగతి అర్థమై ఆగమాగమవుతున్నారు. నాకు, కేటీఆర్‌కు మధ్య మిత్ర భేదం సృష్టించాలని చూస్తున్నారు. తద్వారా భారత రాష్ట్ర సమితిని బలహీనపరచాలని కురచ మనస్తత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. సీఎం చేసే ఇలాంటి కుట్రలు ఫలించవు. కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలకు వ్యతిరేకంగా నేనూ, కేటీఆర్ మరింత సమన్వయంతో సమర్థంగా..రెట్టించిన ఉత్సాహంతో పోరాడతాం. తెలంగాణకు ద్రోహం చేస్తున్న రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్‌ను గద్దె దించడమే మా లక్ష్యం. భారత రాష్ట్ర సమితి విజయపథంలో పురోగమించి.. మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయం" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## విమాన ప్రమాదంలో నాస్కార్ రేసింగ్ దిగ్గజం గ్రెగ్ బిఫిల్.. కుటుంబం దుర్మరణం

**కుటుంబ సభ్యులు సహా మొత్తం ఏడుగురి మృతి**

**నార్త్ కరోలినాలో ల్యాండింగ్ సమయంలో జరిగిన ఘోర ఘటన**

**ప్రతికూల వాతావరణమే కారణమని ప్రాథమిక అంచనా**

**బిఫిల్ మృతి పట్ల నాస్కార్ ప్రపంచం దిగ్భ్రాంతి**

ప్రముఖ నాస్కార్ రేసింగ్ డ్రైవర్, రిటైర్డ్ దిగ్గజం గ్రెగ్ బిఫిల్ ఘోర విమాన ప్రమాదంలో మరణించారు. ఆయనతో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు సహా మొత్తం ఏడుగురు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. నార్త్ కరోలినాలోని స్టేట్స్‌విల్ రీజనల్ ఎయిర్‌పోర్ట్‌లో గురువారం ఉదయం 10:15 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఫ్లోరిడాకు బయలుదేరిన సెస్నా సి550 బిజినెస్ జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రతికూల వాతావరణం కారణంగా తిరిగి ఎయిర్‌పోర్ట్‌కు రావడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలో ల్యాండింగ్ అవుతుండగా విమానం కుప్పకూలి భారీగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో గ్రెగ్ బిఫిల్, ఆయన భార్య క్రిస్టినా, వారి కుమారుడు రైడర్, కుమార్తె ఎమ్మా మరణించినట్లు కుటుంబ సభ్యులు ధ్రువీకరించారు. మరో ముగ్గురు కూడా ఈ ప్రమాదంలో మరణించినట్లు వారు తెలిపారు. ప్రమాదం తర్వాత మంటలు తీవ్రంగా ఉండటంతో మృతదేహాల అధికారిక గుర్తింపు ప్రక్రియ ఆలస్యమవుతోందని అధికారులు పేర్కొన్నారు.వచ్చే వారం తన 56వ పుట్టినరోజు జరుపుకోవాల్సి ఉండగా బిఫిల్ మరణించడం అభిమానులను, క్రీడా ప్రపంచాన్ని తీవ్రంగా కలచివేసింది. నాస్కార్ చరిత్రలోని 75 మంది గొప్ప డ్రైవర్లలో ఒకరిగా గుర్తింపు పొందిన బిఫిల్, తన కెరీర్‌లో ఎన్నో విజయాలు అందుకున్నారు. ఆయన మృతి పట్ల నాస్కార్ కమ్యూనిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పలువురు డ్రైవర్లు, ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా సంతాపం తెలుపుతున్నారు. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ , నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ) ఈ ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితులే ప్రమాదానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు.

## సీఎంల నుంచి మంత్రుల దాకా.. మహారాష్ట్ర రాజకీయాల్లో అవినీతి చరిత్ర

- నకిలీ పత్రాల కేసులో శిక్ష పడటంతో మంత్రి మాణిక్రావ్ కోకాటే రాజీనామా
- గతంలో కుంభకోణాలతో పదవులు కోల్పోయిన ముగ్గురు ముఖ్యమంత్రులు
- మహారాష్ట్రలో అవినీతి ఆరోపణలతో రాజీనామా చేసిన మంత్రుల సుదీర్ఘ చరిత్ర
- హోం మంత్రులుగా పనిచేసిన ముగ్గురు నేతలు అరెస్ట్ కావడం గమనార్హం



మహారాష్ట్ర రాజకీయాల్లో అవినీతి, కుంభకోణాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ప్రభుత్వ ఫ్లాట్ పొందేందుకు నకిలీ పత్రాలు సమర్పించిన కేసులో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, మంత్రి మాణిక్రావ్ కోకాటేకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. ఈ నేపథ్యంలో ఆయన తన మంత్రి పదవికి చేసిన రాజీనామాను ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ గురువారం ఆమోదించారు. దీంతో అవినీతి ఆరోపణలతో పదవులు కోల్పోయిన మంత్రుల జాబితాలో కోకాటే పేరు కూడా చేరింది.గత ఏడాది ప్రభుత్వం కోకాటేను రక్షిస్తోందంటూ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో ఒత్తిడి పెరగడంతో కోకాటే పదవి నుంచి తప్పుకోక తప్పలేదు. మహారాష్ట్ర చరిత్రలో ఇలా మంత్రులు రాజీనామా చేయడం కొత్తేమీ కాదు. సామాజిక కార్యకర్త అన్నా హజారే ఆరోపణలపై ఏర్పాటైన జస్టిస్ పీబీ సావంత్ కమిషన్ నివేదిక ఆధారంగా గతంలో సురేష్ జైన్, పదంసింహ్ పాటిల్, నవాబ్ మాలిక్ వంటి మంత్రులు పదవులు వీడాల్సి వచ్చింది.రాష్ట్ర చరిత్రలో కుంభకోణాల కారణంగా ముగ్గురు ముఖ్యమంత్రులు కూడా తమ కుర్చీలను కోల్పోయారు. సిమెంట్ కుంభకోణంలో ఎ.ఆర్. అంతులే, కుమార్తె మెడికల్ మార్కుల వివాదంలో శివాజీరావ్ నీలంగేకర్-పాటిల్, ఆదర్శ్ హౌసింగ్ స్కామ్‌లో అశోక్ చవాన్ రాజీనామా చేశారు. ఇదే జాబితాలో ఉప ముఖ్యమంత్రులు రాంరావ్ ఆడిక్, ఛగన్ భుజ్‌బల్ (తెల్గీ స్టాంప్ పేపర్ స్కామ్) కూడా ఉన్నారు.అవినీతి ఆరోపణలతో పదవులు కోల్పోయిన కేబినెట్ మంత్రుల జాబితా చాలా పెద్దది. వీరిలో అనిల్ దేశ్‌ముఖ్, సురేష్ జైన్, నవాబ్ మాలిక్, సంజయ్ రాథోడ్ వంటి పలువురు ప్రముఖులు ఉన్నారు. వీరిలో కొందరు జైలు శిక్ష కూడా అనుభవించారు. ఆసక్తికరంగా హోం మంత్రి పదవిని నిర్వహించిన ఛగన్ భుజ్‌బల్, పదంసింహ్ పాటిల్, అనిల్ దేశ్‌ముఖ్.. ముగ్గురూ ఆర్థిక అవకతవకల నుంచి హత్య కేసుల వరకు వివిధ ఆరోపణలతో అరెస్ట్ కావడం గమనార్హం.

## మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ కబడ్డీ సెలక్షన్స్ ఆత్మకూర్ లో ఎంపిక



**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సీనియర్ కబడ్డీ సెలక్షన్స్ ఈ రోజు జరిగాయి జిల్లా మోడ్రన్ కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అధ్యక్షతన ఆత్మకూరు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి క్రీడలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు మండలం కేంద్రంలో ఈ ఐదు సంవత్సరాలు క్రీడల అభివృద్ధి కి కృషిచేస్తామని తెలియచేసారు ఈ రోజు ఎంపికైన క్రీడాకారులకు యూనిఫాం అందిస్తానని తెలిపారు కబడ్డి జాతీయ అధ్యక్షుడు రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా నిభందనలు తెలియపరచారు తేది 26 డిసెంబరు న జరుగు రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలలో ఈ జట్టు పాల్గనాలని కోరారు పిడి సత్యనారాయణరాజు
యువజన నాయకులతో కలిసి క్రీడా మైదానము పరిశీలన చేసారు మైదానం అభివృద్ధికి నిధులు మంజూరి కి కృషిచేస్తానని తెల్పారు. ఆత్మకూరు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కొత్త మాధవ రెడ్డి ఫిజీకల్ డైరెక్టర్ పి.ఇందిర
ఎంపికైన జట్టు కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రములో ఫిఈటీ ఉప్పలయ్య నేతాజీకి యువజన మండలి అధ్యక్షుడు దొంతరబోయిన మురళీ కృష్ణ శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప సర్పంచ్ మజ్జిగ నరేశ్ దొంతర బోయిన భాస్కర్ బూడిద శేఖర్ గడ్డం సతీష్ యాస మహేందర్ రెడ్డి ఎల్మినేటి మురళీ బండారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కొరకే ఉపాధి హామీకి పేరు మార్పు

- దౌల్తాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి

డిసెంబర్ 18 (సీ కే న్యూస్)



**చేగుంట:**కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అత్యంత దారుణమని దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రామీణ్ వీబీ జీరామ్‌జీ బిల్లు-2025తో రాష్ట్రాలపై ఆర్థిక భారం మరింత పెరుగుతుందని మల్లు ఆందోళన వ్యక్తం చేశారు.నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రాలకు షరతులు విధించడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఈ కొత్త బిల్లు ద్వారా ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగార్చాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఉపాధి పథకానికి ఇచ్చే నిధులను కేంద్రం భారీగా తగ్గిస్తోందని విమర్శించారు. కేవలం మెజార్టీ ఉందన్న అహంకారంతోనే ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.ఈ బిల్లును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, కేవలం నాలుగు గంటల చర్చతోనే ముగించాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు. గాంధీ పేరును తొలగించడం ద్వారా బీజేపీ తన సంకుచితత్వాన్ని చాటుకుంటోందని పేర్కొన్నారు. గ్రామీణ పేదల బతుకుదెరువుకు ఆధారమైన పథకానికి తూట్లు పొడిచేలా ఎన్డీయే ప్రభుత్వం వ్యవహరిస్తోందని దీనిపై కాంగ్రెస్ పార్టీ పక్షాన రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ.

- సిబ్బందితో కలిసి శ్రమదానం లో పాల్గొన్న డి ఎం హెచ్ ఓ తుకారాం రాథోడ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 18,**
నవభారత్ పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గుడిపాడు, అశ్వాపురం మణుగూరు సందర్శించి వారి ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది అందరు సమయ పాలన పాటించాలని,అందరు తమ తమ ఉపకేంద్రాలందు దగ్గర్లో అందుబాటులో ఉండాలని లేనియడల శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కుష్ఠ వ్యాధిగ్రాస్తుల గుర్తింపు ఉద్యమంను ఆశ కార్యకర్తలు చేస్తున్న సర్వే ను పరిశీలించిన తరువాత ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలందు జరిగిన శ్రమదాన కార్యక్రమం నందు సిబ్బందితో పాల్గొని వాటి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ శ్రమదానం కార్యక్రమం నందు పాల్గొన్న సిబ్బంది అందరు తమ ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తపరిచారు .ఈ కార్యక్రమం చాలా ఆహ్లాదకరంగా సంతోషంగా మన కేంద్రాన్ని మనమే శుభ్రం చేసుకున్నామని ,అందరం తారతమ్యాలు మరిచి ఈ కార్యక్రమం ఇలాగే ముందుకు తీసుకోని వెళ్లుతామని సిబ్బంది అందరు హార్షం వ్యక్త పరచారు. ఈ కార్యక్రమం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ,డాక్టర్ పుల్లారెడ్డి పి ఓ ఎన్ టీ ఈ పి , డాక్టర్ నిశంత్, డాక్టర్ సంకీర్తన, మోహన్ డిపిఎంఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ ,సోనియా గాంధీల పై బీజేపీది కక్ష సాధింపు చర్య

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకొని సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోనియా రాహుల్ గాంధీలపై వేధింపులకు పాల్పడడానికి నిరసిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టిపిసిసి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేసుల పేరుతో కొన్ని సంవత్సరాల నుండి ఈడిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై
వేధింపులకు పాల్పడి బీజేపీ రాక్షసానందం పొందిందని అన్నారు. డిల్లీ హైకోర్టు తీర్పు బీజేపీ కి చెంప పెట్టు వంటిదని అన్నారు.కాంగ్రెస్ అగ్ర నేతలను రాజకీయంగా దెబ్బతీయలనే దురుద్దేశంతో బిజెపి అక్రమ కేసులు బనాయించి డిల్లీ హైకోర్టు సైతం దీన్ని రాజకీయ ప్రేరేపిత కేసులుగా పరిగణించి ఈడి చార్జిషీట్ ను తిరస్కరించిందని అన్నారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబం వారిది అని అలాంటి నాయకులపై బీజేపీ కుట్రకు పాల్పడం హేయమైన చర్య అని అన్నారు. యావత్తు దేశ ప్రజలు బిజెపి అరాచకాలను గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజ్యంగ బద్ద సంస్థలను బీజేపీ తన స్వంత ప్రయోజనాలకు వాడుకుంటూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీజేపీ వల్ల దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం శూన్యమని అన్నారు. తమ ఆప్తుల ఆస్తులు కాపాడాలానే తపనలో ప్రజా సంక్షేమం గాలికి వదిలేసింది అని విమర్శించారు.అనంతరం శ్రేణులను 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి, స్వంత పూచీకత్తుపై విడుదల చేయనైనది.
ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య,రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్ మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, కాపా ఆదినారాయణ,శెట్టి రంగారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నరాల నరేష్ నాయుడు, గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కిలారి అనిల్, ఏలూరి రవికుమార్,ఫజల్, విప్లవ కుమార్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, జి వి వి ఎల్ నరసింహారావు,ఎదునూ సీతారాములు,ముళ్ళపూడి సీతారాములు, కోసూరి శ్రీనివాస్, బాలాజి నాయక్,లక్ష్మయ్య, లింగాల రవికుమార్,వేల్పుల మురళి,రత్నరాజు, రత్నాకర్,సంపటం నరసింహారావు , జాకీర్ హుస్సేన్,దామా స్వరూప, అన్నపూర్ణ, లక్ష్మీ,సుకన్య, పమ్మి అశోక్,వెన్నపూస సీతారాములు, వసీం,మహమూద్, రాజీవ్ గాంధీ, అన్వేష్ గౌడ్,రాకేష్, దొడ్డా ప్రవీణ్,పత్తికొండ శ్రీనివాస్, పర్వత శ్రీనివాస్,కొంగర సంగయ్య, ఫరీద్ ఖాద్రి సందీప్,నాగేశ్వరరావు,యశ్వంత్, కే నారాయణ,పుల్లారావు, మంగ, కుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యానికి కాంగ్రెస్ పునాది : మంత్రి పొంగులేటి



- కొత్తగూడెంలో ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల అభినందన సభ
- జిల్లాలో 70 శాతం పంచాయతీలు క్లీన్ స్వీప్.. శ్రేణుల్లో ఉత్సాహం

**సికె న్యూస్ ప్రతినిధి చుంచుపల్లి (కొత్తగూడెం) :** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని, ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన 400 మందికి పైగా సర్పంచులను, వేలాది మంది వార్డు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి అభినందించారు.

**కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు**

సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాజకీయాల్లో ఏ పార్టీ జెండా ఎగరాలన్నా, ఏ నాయకుడి భవిష్యత్తు మారాలన్నా దానికి గ్రామ స్థాయి కార్యకర్తలే పునాది అని కొనియాడారు. గత పదేళ్లలో మునుపటి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, కుట్రలతో వ్యవహరించిందని, కానీ తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలపరిచిందని పేర్కొన్నారు. "భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 శాతానికి పైగా స్థానాల్లో మూడు రంగుల జెండాను రెపరెపలాడించిన ఘనత మీదే" అని ఆయన ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అన్నారు.

**ప్రతిపక్షాలవి మసిపూసి మారేడుకాయ చేసే రాజకీయాలు**

పంచాయతీ ఫలితాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఓటమిని జీర్ణించుకోలేక గులాబీ పార్టీ పత్రికల్లో అంకెల గారడీ చేస్తూ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. నిజాయితీగా గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితం పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.

**కార్యకర్తలకు భరోసా.. 'నేనున్నానంటూ' హామీ**

కొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి స్పష్టం చేశారు. "మీ శీనన్నగా నేను ఉన్నాను.. ఏ ఒక్క కార్యకర్తకు చిన్న నొప్పి తగిలినా అండగా ఉంటా" అని భరోసానిచ్చారు. తృటిలో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఆదుకుంటామని, క్రిస్మస్ పండుగ లోపే ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గెలిచిన వారిని గౌరవించుకుంటామని ప్రకటించారు.

**హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని మంత్రి పునరుద్ఘాటించారు. గడిచిన రెండేళ్లలో చేసిన సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి సోపానాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట ప్రసన్న, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), కోరం కనకయ్య (ఇల్లందు), ఆదినారాయణ (అశ్వారావుపేట), రాంరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి.

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 18,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న (ఆదివారం) తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

1.యాక్సిడెంట్ కేసులు
2.సివిల్ కేసులు
3.చీటింగ్ కేసులు
4.చిట్ ఫన్డ్ కేసులు
5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు
6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు
7.చిన్నచిన్న దొంగతనం కేసులు
8.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
9. కుటుంబ తగాదాలు
10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు
12. కొట్టుకున్న కేసులు
13. సైబర్ క్రైమ్ కేసులు
14. చెక్ బౌన్స్ కేసులు

ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




## మేయర్ ను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**నగర మేయర్ పునుకొల్లు నీరజను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య కారణాల వల్ల ఇటీవల ఆమెకు సర్జరీ జరుగగా ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.
ఈ కార్యక్రమంలో వీరితో పాటు రంగా జనార్ధన్, ముళ్ళపాటి సీతారాములు, గజ్జి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రామిరెడ్డి మృతదేహాన్ని ఖమ్మం నగరంలోని మమత హాస్పిటల్‌లో గురువారం సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు తెలిపారు.
అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి ప్రాంతంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్ తండ్రి ఏనుగు రాములు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# షేక్ ఖాసింబికి ఘన సన్మానం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండలం నాగులవంచ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 12వ వార్డులో 108 ఓట్ల మెజారిటీతో గెలిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి షేక్ ఖాసింబిని బైపాస్ రోడ్డు సెంటర్లోసన్మానించడంజరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కందరబోయిన కొండలరావు అధ్యక్షత వహించారు. సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు
ఆలస్యం రవి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు ఎద జల్లిన 12వ వార్డు ప్రజలు బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం కార్యకర్తల కృషితో ఖాసింబీ ఘన విజయం సాధించారని, మూడు పార్టీ కార్యకర్తల ను,ఎస్ కే మీరాను అభినందించారు. బిఆర్ఎస్ పార్టీనాయకులువంకాయలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ రైతుబంధు, మహిళలకు ఇవ్వాల్సిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇవ్వాల్సిన మహాలక్ష్మి పథకం కింద 2500/-. మొదలైన పథకాలను తుంగలో తొక్కినది అన్నారు. సర్పంచి గా డబ్బు వెద జల్లి గెలిచిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలోమాజీమునుకుంట్ల నాగరత్నం,వంకాయలపాటి. త్రివేణి,తోటకూరి రమాదేవి, అంబటి జ్యోతి, మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు, సిపిఎం డివిజన్ నాయకులు ఆలస్యం రవి,తోటకూరివెంకటనరసయ్య ,టిఆర్ఎస్ నాయకులువంకాయలపాటి లచ్చయ్య,వంకాయలపాటిసత్యనారాయణ, మండలబిజెపి అధ్యక్షులు కొండ గోపి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, అంబటి వెంకటి,సామినేని బాబురావు, కొల్లి బాబు, రౌతుఅప్పారావు, తోటకూరిచిన్న,బట్టుతిరుపతిరావు, కాసాని బుచ్చిబాబు, తాతశ్రీను ,కొరకొప్పులబాబు,అంబటిసత్యనారాయణ,కందిమల్లపుల్లయ్య, వంకాయలపాటిశివ,ఉద్దండు,ముప్పిడివెంకన్న,ఎస్కేమీరా,సిపిఎం,బి ఆర్ ఎస్, బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబా వారి ఆశీర్వాదం అందుకున్న సర్పంచులు

# గుమ్మడి కృష్ణవేణి, కుంజా కొండమ్మ...

- శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు...
- అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో నూతన సర్పంచులను ఆహ్వానించిన ఆలయ కమిటీ...
- అన్న ప్రసాద వితరణ కార్యక్రమంనకు సహకరించిన దాతలు నిఖిల్ రెడ్డి ప్రీతి దంపతులు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 18,**భద్రత కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లోని శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారకా సాయిబాబా వారి మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ , తాళగొమ్మూరు సర్పంచి గుమ్మడి కృష్ణవేణి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ,నూతన సర్పంచులకు ఆలయ కమిటీ వారు వేద ఆశీర్వాదం ,శాలువా పూలదండలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ బాబా అనుగ్రహంతో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని, మమ్మల్ని గెలిపించిన ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు,.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు కుంజా కొండమ్మ, గుమ్మడి కృష్ణవేణి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాబా దయవల్ల గ్రామంలోనే సమస్యలన్నిటిని తీర్చి, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని నూతన సర్పంచులకు సాయిబాబా వారు అనుగ్రహించాలని కోరుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో సాయిబాబా వారి అనుగ్రహంతో మీరు మీరు ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంనకు సహాయం అందించిన దాతలు మారం నిఖిల్ రెడ్డి ప్రీతి దంపతులు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆలయ కమిటీ వారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన

# మనోహర్ బాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండల కేంద్రంలోని బి సి కాలనీలో గురువారం నాడు జరిగిన నాకనబోయిన రాంబాబు దంపతుల పిల్లల వోణీల ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు. ఈ కార్యక్రమంలో కోల నాగేశ్వరావు,రహమతుల్లా,చింతల సైదులు,కొలిపాక మురళి,వెంకట్ మరియు తదితరులు పాల్గొన్నారు

## నూతన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ ను ఘనంగా సన్మానించిన గ్రామ సెక్రెటరీ డ గ్రామపంచాయతీ సిబ్బంది




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
చింతకాని మండలం నాగులవంచ గ్రామ నూతన సర్పంచ్ నారగని రాంబాయి కి మరియు ఉపసర్పంచ్ అంబటి శరత్ కి శాలువాతో సత్కరించినటువంటి గ్రామ సెక్రెటరీ చిరంజీవి మరియు పంచాయతీ వర్కర్స్ అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సింగరేణి దినోత్సవ సందర్భంగా వెల్ బేబీ షో కార్యక్రమం...

**ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 18,**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు నందు జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలు- 2025 ను పురస్కరించుకొని ఉద్యోగులు వారి కుటుంబ మహిళల కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే కొత్తగూడెం ఏరియా లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పిల్లలకు వెల్ బేబీ షో నిర్వహించారు. గురువారం ఉదయం 9.30 గంటలకు రుద్రంపూర్ డిస్పెంసరి నందు ఒకటి నుండి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులకు వెల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహించుటకు ముఖ్య ఉద్దేశం చిన్నారుల యొక్క ఆరోగ్య స్థితిగతులను డాక్టర్ తో చూపించుకొని వారికి తగిన ఆహార అలవాట్లను పిల్లలు ఏ వయస్సు లో ఎంత బరువు ఉండాలి ఏ ఆహారం తీసుకోవాలి అను వాటిపై తెలుసుకొనుటకు ఈ వెల్ బేబీ షో కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని ముఖ్యంగా చిన్నారులకు చిన్న వయసులో మొబైల్ ఫోన్లను అలవాటు చేయకూడదని తద్వారా వారి యొక్క మానసిక స్థితిపై ప్రభావం చూపి వారు మానసిక పరమైన వ్యాధులకు గురవుతున్నారని ఎక్కువ శాతం పిల్లలు ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ లకు ఎక్కువగా అలవాటు పడుతున్నందున వారికి సెల్ ఫోన్ లను దూరం పెట్టి ఫిజికల్ ఎక్సర్సైజ్ సంబంధించిన ఆటలను ఆడించాలని వెల్ బేబీ షో కార్యక్రమాన్నికి హాజరైన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు తేదీ.23 డిసెంబర్ మంగళవారం న కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం లో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకల నందు బేబీ కింగ్, బేబీ క్వీన్, ప్రిన్స్ - 1, ప్రిన్స్- 2, ప్రిన్సెస్ - 1, ప్రిన్సెస్ - 2 మొత్తం ఆరు (6) బహుమతులు అందజేయ బడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి జి. మధురవాణి తో పాటు లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి ఏజిఎం(పర్సనల్) జి. వి మోహన్ రావు, డివై పిఎం జి. హరీష్, సీనియర్ పిఓ మజ్జి మురళీ, సేవా సెక్రెటరీ వై అనిత,పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## శాంతి ప్రేమ కరుణకు ప్రతీక క్రిస్టమస్.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 18,**క్రిస్టమస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్టమస్ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఉద్యోగులు, సిబ్బందికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు శాంతాక్లాజ్, వేషధారణలతో పాటు నృత్యాలు, పాటలు, సందేశాత్మక ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు. క్రిస్టమస్ పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషం, ప్రేమ, కరుణ, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేసే గొప్ప పండుగ అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్టమస్ పండుగ యొక్క అసలైన సందేశమని తెలిపారు.క్రిస్టమస్ పండుగను క్రైస్తవ సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ ప్రతి ఇంట్లో ప్రేమ, సంతోషం, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణ లత లెనీనా, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు జిల్లా అధికారులు, పాస్టర్లు ప్రభుదాస్, తిమోతి, ఐడీఓసీ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేత

- విద్యార్థులకు అన్ని విధాలుగా తరుణ్ ఫౌండేషన్ అండగా ఉంటుంది
- తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం లావణ్య నర్సింహా




**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూర్(ఎం) పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం తరుణ్ 7వ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో చదువుతున్న అన్ని తరగతుల విద్యార్థుల మొదటి ర్యాంక్ ఉన్న విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం లావణ్య నర్సింహా చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది వారు మాట్లాడుతూ తరుణ్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని వాహనాలు డ్రైవింగ్ చేసేసమయం హెల్మెట్ ధరించాలని సూచించారు నిరుపేద విద్యార్థులకు చదువుకోడానికి ఆర్థిక సహాయం కూడా అందజేస్తామని అన్నారు అనంతరం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు విద్యార్థులకు తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,సర్పంచ్ మంజుల నర్సింహా, మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తాసందీప్ వెంకటేష్, శ్రీనివాస్, మహేష్, రమేష్, రాజు, వినోద్, లక్ష్మమ్మ, నిర్మల పాఠశాల ఉపాధ్యాయులు నూతన వార్డు సభ్యులు గ్రామ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ బలపరిచిన ఉప సర్పంచ్ గా తంగిరాల మాధవి

- ఉత్కంఠంగా కొనసాగిన ఉపసర్పంచ్ ఎన్నిక
- కాంగ్రెస్ పార్టీ మెజార్టీ ఉన్న ఉప సర్పంచ్ చేజార్చుకున్న వైనం



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది విధితమే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు.. ఉత్కంఠంగా సాగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మరియు సిపిఐ పార్టీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది , కాంగ్రెస్ పార్టీ లో మెజార్టీ అభ్యర్థులు ఉన్నా కూడ వర్గపోరు ఉండడం కారణంగా చివరిగా సిపిఐ పార్టీ బలపరచిన ఉప సర్పంచ్ అభ్యర్థిగా తంగిరాల మాధవిని ఎన్నుకోవడం జరిగింది...

## చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్ ను, శాలువతో సత్కరించిన, పాస్టర్ రాజశేఖర్




**డిసెంబర్ 18 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట పట్టణానికి చెందిన సర్పంచ్ సంద్రుగు స్రవంతి,సతీష్ లను పొలంపల్లి పాస్టర్ రాజశేఖర్ వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, బాను, పాల్గొన్నారు..

# ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి



**డిసెంబర్ 18 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ కరీంనగర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ అక్బర్(20)తేదీ 29 11 2025 నాడు తన వ్యవసాయ పొలములో ట్రాక్టర్ తో దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడగా తలకు బలమైన రక్త గాయాలు కాగా,విషయం తెలుసుకున్నా కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రి కి తరలించారు,చికిత్స పొందుతూ నేడు చనిపోయినాడు, ఇట్టి విషయములో మృతుని చిన్ననాన మహమ్మద్ త య్యర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలపై కక్ష సాధింపు చర్యలకు నిరసన...



రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సి కే న్యూస్:నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్ష సాధింపుతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై జరుగుతున్న చర్యలకు వ్యతిరేకంగా గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర %ఱఖీ×ణజ% కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో రోడ్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొత్తకుర్మ శివకుమార్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, డివిజన్ ప్రెసిడెంట్లు, మహిళా విభాగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసనకు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అణిచివేయాలనే ఉద్దేశంతో అక్రమ కేసులు నమోదు చేస్తోందని నాయకులు ఈ సందర్భంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు.

### పిట్లం సర్పంచ్ ఉపసర్పంచ్ లకు మెడికల్ యూనియన్ అసోసియేషన్ ఘనంగా సన్మానం



కామారెడ్డి: సి కే న్యూస్,నూతనంగా పిట్లం గ్రామ సర్పంచ్ గా మరియు ఉప సర్పంచ్ గా ఎన్నికైనటువంటి పిట్లం సర్పంచ్ కుమ్మరి శేఖర్ ఉప సర్పంచ్ అవేజ్ లకు పిట్లం మెడికల్ యూనియన్ అసోసియేషన్ తరపున శాలువాతో పూల మాలలు వేసి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్స్ అధ్యక్షులు శ్రీనివాస్ సభ్యులు కుమ్మరి యాదగిరి మెడికల్ వంశీ రాజు కృష్ణ బలరాం యూనియన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ కి ఢిల్లీ కోర్టు షాక్

- ఈడి ఫిర్యాదును కొట్టేసిన కోర్టు



గీసుకొండ మండలం సి కే న్యూస్, కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టం చేసింది నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు నరేంద్ర మోదీ, అమిత్ షా రాజకీయాలకు గట్టి ఎదురుదెబ్బగా మారింది.

మోడీ ప్రభుత్వాన్ని విముక్తి కల్పించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు

ఏఐసిసి మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు నేషనల్ ఎరాల్డ్ పత్రికలో పెట్టుబడుల వ్యవహారంపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లు అక్రమంగా చేర్చినందుకు గాను వరంగల్ జిల్లా బీజేపీ కార్యాలయం ముందు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటినుండి బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం కన్నా ఎక్కువగా ఈ డి, సిబిఐ విశ్వసించినదని అన్నారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు నరేంద్ర మోదీ, అమిత్ షా రాజకీయాలకు గట్టి ఎదురుదెబ్బగా మారింది అని,నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేసింది, కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టం చేసింది అని అన్నారు.బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్ష వి నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఇడి ద్వారా కేసుల్ని పెట్టిస్తుంది అని,కానీ ఢిల్లీ కోర్టు తీసుకున్న నిర్ణయంతో 'తీర్పు న్యాయానికి అనుకూలంగా వచ్చింది అనిసత్యం గెలిచిందన్నారు. మోడీ ప్రభుత్వాన్ని విముక్తి కల్పించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు. అని అన్నారు

## ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి
- ఖమ్మం నగరం 14వ డివిజన్ లో బీటి రోడ్డు, సిసి రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -19 :ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం నగర పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి, గురువారం ఖమ్మం నగరం 14వ డివిజన్ గోపాలపురం నందు 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన బీటి, సిసి రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి పనులకు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సంపూర్ణంగా సహకరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం భూ కబ్జాదారులు, రౌడీలను నగరానికి దూరంగా పెట్టడం జరిగిందని అన్నారు.

ప్రస్తుత పాలనలో అక్రమ కేసులు, భూ కబ్జాలు, మట్కా, గంజాయి ఎట్టి పరిస్థితుల్లో ఉండవని మంత్రి స్పష్టం చేశారు. గంజాయి వల్ల మన బిడ్డలు నాశనం అవుతారని, దౌర్భాగ్యులు సంపాదన కోసం చిన్న పిల్లలకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేసే దుస్థితి వచ్చిందని, దీనిని నియంత్రించడానికి ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని మంత్రి కోరారు.

ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం 50 కోట్ల నిధులు మంజూరు చేసిందని, జనవరి నెలలో మరో 50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఉపయోగకరమైన పనులు నగరంలో చేపడుతున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

గోపాలపురంలో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు మూడు నెలల లోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు పూర్తి కాని పక్షంలో మరిన్ని నిధులు మంజూరు కావని, చేసే పనిలో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పది కాలాల పాటు చేసిన పని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు.

ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా, నూతన డ్రైయిన్ లు, రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను వెంట పడి నాణ్యతతో ఎవరు పూర్తి చేయిస్తారో, ప్రజలలో వారికి ప్రాబల్యం పెరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో అటువంటి వారు విజయం సాధిస్తారని మంత్రి తెలిపారు. ప్రజల ఇబ్బందులను అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించే దిశగా నాయకత్వం పని చేయాలని, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయాలని, రాజకీయంగా ఎటువంటి వివక్ష చూపాల్సిన అవసరం లేదని మంత్రి అధికారులకు సూచించారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 14వ డివిజన్ నందు 2 కోట్ల 25 లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేశారని, కిలో మీటర్ మేర సిసి డ్రెయిన్, 2 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి భవనం, ఓపెన్ జిమ్ ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గోపాలపురం డివిజన్ నందు పూర్తి చేశామని, ఖమ్మం నగరానికి ఇటీవలె మంజూరైన 50 కోట్ల గ్రాంట్ లో 14వ డివిజన్ కు కోటి రూపాయలు కేటాయించామని, దీనికి సంబంధించి పనులు త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో ఫుట్ పాత్, పార్కుల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మన నగరానికి మణిహారంగా కేబుల్ బ్రిడ్జి, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే, సింథటిక్ ట్రాక్ ప్రధాన రోడ్ల విస్తరణ వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేలా, పచ్చదనం పెరిగేలా పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పెండింగ్ సమస్యలపై ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 18,మణుగూరు మరియు పరిసర గిరిజన గ్రామాల్లో ఏళ్లుగా పరిష్కారం కాని పౌర, ఉపాధి, ఆరోగ్యం, విద్య సంబంధిత సమస్యలపై తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం మణుగూరు-ఇల్లందు గెస్ట్ హౌజ్‌లో జరిగింది.

వినతిపత్రంలో మణుగూరు మున్సిపాలిటీని మళ్లీ మెజర్ గ్రామ పంచాయితీగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీగా మారిన తర్వాత చినరాయిగూడెం, కమలాపురం, అన్నారం, రాజుపేట వంటి గిరిజన గ్రామాలకు 100 రోజుల ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్)తో పాటు గ్రామ పంచాయితీ సంక్షేమ పథకాలు అందడం లేదని పేర్కొన్నారు.

గత సుమారు 20 ఏళ్లుగా మణుగూరులో స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రజాస్వామ్య హక్కులు దెబ్బతిని పరిపాలనా నిర్లక్ష్యం నెలకొందని తెలిపారు. అలాగే కాళీమాత ఏరియా-గాంధీనగర్ ప్రాంతంలో సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల వల్ల తీవ్ర దుమ్ము, ధూళి కాలుష్యం ఏర్పడి ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్, కిడ్నీ సమస్యలతో బాధపడుతూ మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాన్ని ప్రమాదకర జోన్‌గా ప్రకటించి, 2016లో పునరావాసం సూచించినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని వినతిలో పేర్కొన్నారు.

అదేవిధంగా మణుగూరులో మంజూరైన జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను అడవి ప్రాంతానికి తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎస్సీసీఎల్, బీటీపీఎస్ వంటి పరిశ్రమల కారణంగా ప్రాక్టికల్ శిక్షణకు మణుగూరే అనుకూలమని, కళాశాల ఇక్కడే కొనసాగాలని కోరారు. కళాశాల కోసం బీటీపీఎస్ మంజూరు చేసిన రూ.1.30 కోట్ల సీఎస్‌ఆర్ నిధుల వినియోగంపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కర్నె రవి, మణుగూరు మున్సిపాలిటీని మెజర్ గ్రామ పంచాయితీగా మార్చడం, గిరిజన గ్రామాలకు ఉపాధి హామీ పథకాలు పునరుద్ధరించడం, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం, గాంధీనగర్ కాలుష్య బాధితులకు న్యాయం చేసి పునరావాసం కల్పించడం, జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను మణుగూరులోనే కొనసాగించడం వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కవితను విజ్ఞప్తి చేశారు.

## వరుస హత్యలకు మద్యమే కారణం.

- మద్యం గంజాయ్ కి స్లమ్ ఏరియా పిల్లలె బలి పశువులు.
- గంజాయి అసలు ముఠా పై కొరడా జూలి పించాలి.
- యువకులను చెడగొట్టే అనకొండల పై నిఘా వర్గాలు దర్యాప్తు చేయాలి.
- రాబందుల చెరలో చిక్కిన యువకుల భవిష్యత్తు తెల్లారిపోతుంది.
- ఉన్నతాధికారులు భద్రాచలం ప్రశాంతత కై వ్యూహం పన్నాలి
- ఆదివాసి నేత కంగాల రమణకుమారి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 18,వరుస హత్యలతో భద్రాచలం ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైందని గంజాయి మద్యం షాప్ ల వలన యువకులు చెడు మార్గం పడుతున్నారని కచ్చితంగా గంజాయి మద్యం మహమ్మారిపై కొరడా జులిపించాలని ఉన్నతాధికారులను మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఒక ప్రకటనలో కోరారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాచలం దక్షిణ అయోధ్యగా పేరు ప్రఖ్యాతలు గాంచిన ప్రదేశమని ఈ ప్రాంతానికి అనేక ప్రాంతాల నుంచి ఈ ప్రదేశాన్ని చూడటానికి భక్తులు పర్యటకులు వస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో గంజాయి స్మగ్లర్లు అలాగే మద్యం సిండికేట్ వ్యాపారస్తులు ఈ ప్రాంత ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని భద్రాచలం ప్రజల మనోభావాలను ప్రశాంతత గల వాతావరణాన్ని తునాతునకలు చేస్తున్నారని ఆమె ఆవేదన చెందారు స్లం ఏరియా పిల్లలను టార్గెట్ చేసి కొంతమంది వారి చీకటి వ్యాపారాలకు ఉపయోగించుకుంటున్నారని ఆ దొంగల ముఠాను పోలీసులు పట్టుకొని ఈ ప్రాంతంలో సమూలంగా గంజాయి మద్యం అమ్మకాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో భద్రాచలంలో గ్యాంగ్ వారు జరుగుతున్నాయని ఇవి కేవలం మద్యం గంజాయి మత్తుల్లోనే జరుగుటం అధికారులు చూసి చూడనట్టు పోవడం వలన పెట్రేగిపోతున్నారని ఆమె అన్నారు నడిరోడ్డున సినిమా పక్కిలో యువకులు అతి కిరాతకంగా హత్య గావించడం భద్రాచలానికి మాయని మచ్చగా మిగిలిపోతుందని ఆమె ఆవేదన చెందారు వరుస హత్యలతో భద్రాచలానికి ఉన్న చరిత్ర కనుమరుగవుతుందని అలాగే పట్టణం ప్రజలు వరుసహత్యలతో భయభ్రాంతులకు గురవుతున్నారని ఆమె తెలిపారు ప్రతి కాలనీలో యువకుల తో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె కోరారు తక్షణమే బార్ షాపులను బందు చేయాలని గంజాయి స్మగ్లర్ దారులపై నిఘా వర్గాలు సంపూర్ణంగా పనిచేసి మూలాల పైన దాడి చేయాలని భద్రాచలం ప్రశాంత వాతావరణం కల్పించాలని ప్రతి హత్యల వెనుక ఎవరి హస్తముందో సమగ్ర దర్యాప్తు నిర్వహించి వారిపైన కఠినమైన చర్యలు చేపట్టి



భద్రాచలా న్ని కాపాడాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# క్షేత్ర స్థాయిపై జనసేన దృష్టి...



**ఏలూరు, డిసెంబర్ 18, :**
జనసేన సంచలన నిర్ణయాలను తీసుకుంటోంది. గతానికి భిన్నంగా వ్యవహరిస్తోంది. క్షేత్రస్థాయి నుంచి బలపడాలని చూస్తోంది. జనసేన ఆవిర్భవించి పుష్కరకాలం అవుతోంది. 2014 ఎన్నికల నాటికి జనసేన ప్రకటన చేశారు పవన్ కళ్యాణ్. అయితే అప్పటికప్పుడు ఎన్నికల్లో పోటీ చేయడం సాహసం అని భావించిన ఆయన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి, కేంద్రంలో బిజెపికి మద్దతు తెలిపారు. అయితే అలా ఈ పదేళ్లలో తొలుత అపజయాలు, ఆ తరువాత ఇప్పుడు ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యం లభించింది. అయితే ఈ మొత్తం పరిణామ క్రమంలో ఆ పార్టీ క్షేత్రస్థాయిలో బలపడే ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు ఆ ప్రయత్నంలో ఉంది జనసేన. వార్డు, గ్రామ, పంచాయితీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేసింది.ప్రస్తుతం జనసేన కార్యదర్శిగా రామ్ తాళ్లూరి ఉన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా ఉండగా మరో ఇద్దరు మంత్రులుగా ఉన్నారు. 21 మంది ఎమ్మెల్యేలతో పాటు ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్సీలు సైతం కొనసాగుతున్నారు. అయితే ఇప్పుడు ఉన్నఫలంగా ఉన్న కమిటీలను రద్దు చేసింది జనసేన. మొన్ననే ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. అందుకే ఇప్పుడు ఉన్న కమిటీలను రద్దు చేసినట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి వెంట నడిచిన వారికి ఈ కమిటీల్లో ప్రాధాన్యం ఇవ్వనన్నారు. కొత్తవారికి సైతం చోటిచ్చే ఛాన్స్ కనిపిస్తోంది.జనసేన నాయకత్వం పై ఒక విమర్శ ఉండేది. క్షేత్రస్థాయిలో గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే చర్యలు చేపట్టడం లేదన్న అపవాదు ఉండేది. ఎంతవరకు పై స్థాయిలో ముందుకెళ్లడమే తప్ప కిందిస్థాయిలో పట్టించుకోవడంలేదని పవన్ కళ్యాణ్ పై ఎక్కువ మంది ఆవేదనతో ఉండేవారు. కానీ ఇప్పుడు గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. ప్రతి వార్డుకు ఇన్చార్జి తో పాటు గ్రామ కమిటీలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను నియమించడం ద్వారా జనసేనకు స్పష్టమైన బలం ఉంచుకునేలా చూస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో జనసేనకు ఓట్ల పరంగా మెరుగైన శాతం దక్కింది. సీట్ల పరంగా కూడా శతశాతం విజయం దక్కించుకుంది. అందుకే ఈసారి ఓట్లు పెరగాలి.. సీట్లు పెరగాలని ఆలోచన చేసి కమిటీలను ఏర్పాటు చేసినట్లు స్పష్టం అవుతోంది.

**టార్గెట్ జగన్ కంటిన్యూ....**
పవన్.. ప్రసంగాలతో రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. జనసేన ఆవిర్భావం నుంచి ఇప్పుడు డిప్యూటీ సీఎం వరకు.. ప్రసంగం ఏదైనా సరే.. ఎప్పుడైనా సరే.. సూటిగా, సుత్తిలేకుండా.. కౌంటర్కు ఎన్‌కౌంటర్ అన్నట్లుగా ఆయన మాటలు వినిపిస్తుంటాయ్. ఇప్పుడు కూడా అలానే వినిపిస్తున్నాయ్. ప్రత్యర్థి పార్టీకి కౌంటర్‌లు ఇవ్వడమే కాదు.. కూటమి పార్టీల ఐక్యతపై జరుగుతున్న ప్రచారానికి తన మార్క్ ఆన్సర్లు ఇస్తున్నారు పవన్. వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ మరింత ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు కనిపిస్తున్నారా అంటే.. వరుస పరిణామాలు అవును అనేలా అనిపిస్తున్నాయనే చర్చ జరుగుతోంది. పవన్ ప్రతీ ప్రసంగంలోనూ.. ఆచితూచి మాటలు, స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.కొత్తగా ఎంపికైన పోలీసు కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. ఐతే అక్కడ ఆయన మాట్లాడిన మాటలు.. రాజకీయంగానే కాదు.. పరిపాలనా పరంగానూ ఆసక్తి రేపుతున్నాయ్. పోలీసు వ్యవస్థను బెదిరించే ధోరణిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని పవన్ అన్నారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ఎవరిపైనా ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులపై జగన్ చేసిన వ్యాఖ్యలను హైలైట్ చేస్తూ.. అలాంటి ప్రకటనలను ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని పవన్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి సర్కార్ అండగా ఉంటుందన్న భరోసా ఇచ్చారు. దీంతో ఇప్పుడు కొత్త చర్చ స్టార్ట్ అయింది. అంటే.. జగన్ ప్రతీ మాటను పవన్ సునిశితంగా పరిశీలిస్తున్నారా.. ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తూ కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తున్నారా అనే చర్చ జరుగుతోంది.జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇవ్వడమే కాదు.. పవన్ ప్రసంగాన్ని చూసినప్పుడు కొన్ని ఆసక్తికర అంశాలు కనిపిస్తున్నాయ్. సీఎం చంద్రబాబుతో పాటు.. మంత్రి నారా లోకేశ్‌ను కూడా ఈ మధ్య తన ప్రసంగాల్లో ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు పవన్. ప్రభుత్వానికి అన్ని జిల్లాలు ఒక్కటేనని.. ఐతే ముఖ్యమంత్రికి ఎంత ప్రేమ లేకపోతే సత్యసాయి జిల్లాకు పరిశ్రమలు తెచ్చారు.. ఎంత అభిమానం లేకపోతే ప్రకాశం జిల్లాకు %జీజీవీ% ప్రాజెక్టు ఇచ్చారంటూ చంద్రబాబు తీరును ప్రశంసించారు. అదే సమయంలో మంత్రి లోకేశ్ ప్రస్తావన తీసుకువచ్చారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన వేడుకలో.. లోకేశ్ లేకపోవటం పెద్ద లోటు అంటూ చెప్పుకొచ్చారు. ఇలా ఒక రకంగా కూటమి పార్టీల మధ్య మంచి సఖ్యత ఉంది.. ఒకరికొకరం సహకరించుకుంటున్నాం అనే సంకేతాలను కూడా తన ప్రసంగాల ద్వారా పార్టీ కేడర్‌లోకి పంపుతున్నారు పవన్. మరో పదిహేనేళ్లు కూటమిదే అధికారం అనే మాట విషయంలో ఎంత స్ట్రాంగ్ ఉన్నాననేది కూడా.. తన ప్రసంగాలతో చెప్తున్నారు పవన్.అప్పుడు విపక్ష నేతగా అయినా.. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా అయినా.. పవన్ మాటలో వేడి తగ్గలే.. తగ్గేదే లే అని జనసేన కార్యకర్తలు అంటున్నారు. ఇదంతా ఎలా ఉన్నా.. పవన్ కళ్యాణ్ ప్రతి మాటను లెక్కచేసి మాట్లాడుతున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది. కూటమిలోని ప్రధాన నేతల మధ్య ఎలాంటి దూరం ఏర్పడకుండా చూసుకోవాలన్న ఆలోచన ఆయన మాటల్లో ప్రతిబింబిస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. అదే సమయంలో ప్రత్యర్థుల వ్యాఖ్యలపై అప్రమత్తంగా ఉండే వ్యూహం కూడా ఈ ప్రసంగంలో కనిపిస్తోందన్న చర్చ కొనసాగుతోంది.

# స్పీకర్ సరే... ప్రజాకోర్టు ఉందిగా...



**హైదరాబాద్, డిసెంబర్ 18, :**
పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఒత్తిడితో స్పీకర్ ప్రసాద్ కుమార్ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం పడింది. సుప్రీం నిర్ణయించిన గడువు డిసెంబర్ 18 ముంచుకొచ్చిన తరుణంలో ఐదుగురిపై పిటిషన్లు తిరస్కరించారు. మిగిలిన ఐదుగురిలో నలుగురివి కూడా తిరస్కరిస్తారు. ఒక్క దానం నాగేందర్ విషయాన్ని మాత్రం పెండింగ్ పెడతారు. ఆయన పార్టీ మారలేదని చెప్పి తప్పించుకునే అవకాశం లేదు. ఆయన సంగతి పక్కన పెడితే మిగతా 9 మంది ఎమ్మెల్యేలు సేఫ్ అయినట్లేనా అంటే.. చెప్పడం కష్టమే. దానికి కారణం కోల్ కతా హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు.నవంబర్‌లో కోల్ కతా హైకోర్టు బీజేపీ టికెట్‌పై ఎమ్మెల్యేగా గెలిచి తృణమూల్‌లో చేరిన ముకుల్ రాయ్ పై అనర్హతా వేటు వేసింది. మొదట స్పీకర్ వద్ద బీజేపీ అనర్హతా పిటిషన్ వేసింది. రెండేళ్ల పాటు విచారణ చేసిన స్పీకర్ .. పిటిషన్ ను తోసి పుచ్చారు. దీనిపై బీజేపీ హైకోర్టును ఆశ్రయించింది. విచారణ జరిపిన హైకోర్టు స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని కూడా రద్దు చేసి.. ముకుల్ రాయ్ పై అనర్హతా వేటు వేసింది. సభా వ్యవహారాల్లో స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు కొట్టి వేయడానికి అవకాశం ఉందా లేదా అన్నదానిపై రాజ్యాంగపరమైన చర్చలు ఉన్నాయి. కానీ ఇక్కడ తీర్పు వచ్చేసింది. ఇంకా సుప్రీంకోర్టులో సవాల్ చేయలేదు. ముకుల్ రాయ్.. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ గా ఉన్నారు.బెంగాల్‌లో ఒక్క ఎమ్మెల్యే గురించి హైకోర్టు ఇలాంటి తీర్పు వచ్చింది. ఒక్కరైనా పది మంది అయినా కోల్ కతా హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇక్కడ కూడా అన్వయిస్తే మాత్రం పది మందిపై అనర్హతా వేటు వేయాలి . బెంగాల్ లో ముకుల్ రాయ్ లానే.. ఇక్కడ పది మంది బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ లో చేరారు. వారిపై అనర్హతా పిటిషన్లను స్పీకర్ తోసి పుచ్చుతున్నారు. కానీ వారు పార్టీ మారారన్నది మాత్రం బహిరంగసత్యం. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పీఏసీ చైర్మన్ గా ఉన్నారు. ఇది కూడా బెంగాల్ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో సరిపోలింది. అందుకే బీఆర్ఎస్ పార్టీ మరింత ఆత్మవిశ్వాసంతో న్యాయపోరాటం చేయనుంది. ఇది పిరాయింపు ఎమ్మెల్యేలకు మరింత టెన్షన్ పుట్టించే అవకాశం ఉంది.హైకోర్టులో గతంలో కొంత మంది ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఎప్పుడూ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద మాత్రం అలాంటి అనర్హతా వేయలేదు. అఫిడవిట్‌లో తప్పులు ఉన్నాయనో.. మరో కారణంతోనో అనర్హతా వేటు వేశారు. ఏపీలో ఓ ఎమ్మెల్యేపై అనర్హతా వేటు వేసి.. రెండో స్థానంలో ఉన్న అభ్యర్థితో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించారు. ఎక్కడైనా ఉపఎన్నిక పెడతారు కానీ ఇలా రెండో స్థానంలో ఉన్న వారితో ప్రమాణం చేయించడం అరుదు. అదే సమయంలో అనర్హతా చట్టం ప్రకారం స్పీకర్ నిర్ణయమే ఫైనల్. ఆయన చెప్పేదే తీర్పు. కోర్టులు ఈ చట్టాల్లో జోక్యం చేసుకుని తీర్పులు ఇవ్వలేదు. అందుకే ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎంత టెన్షన్ పడినా చివరి విజయం తమదే అవుతుందని గట్టి నమ్మకంతో ఉంటున్నారు. కానీ వారికి వచ్చే రెండు, మూడేళ్లూ టెన్షన్ తప్పదని అనుకోవచ్చు.

# భారతి సిమెంట్స్ లీజులు రద్దు

**విజయవాడ, డిసెంబర్ 18,**
భారతి సిమెంట్స్ లీజులను రద్దు చేసేందుకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. అక్రమాలకు పాల్పడిన అంశాలపై వివరణ కోరింది. పదిహేనురోజుల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది.వారు ఇచ్చే సమాధానాన్ని పరిశీలించి నిర్ణయం ప్రకటిస్తారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా.. చట్టపరంగా ప్రభుత్వాధికారులు ముందుకు వెళ్తున్నారు. భారతి సిమెంట్స్ విషయంలో ల్యాప్స్ అయిపోయిన లీజులను నిబంధనలకు విరుద్ధంగా వ్యవస్థల్ని ఉపయోగించుకుని భారతి సిమెంట్స్ కు కేటాయింపు చేసుకున్నారు. కేంద్రం ఈ విషయాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించి ఏడాది అయిపోయింది.భారతి సిమెంట్స్ అసలు పేరు భారతి సిమెంట్స్ కాదు. రఘురాం సిమెంట్స్. వైఎస్ సీఎం అయ్యాక దాన్ని జగన్ కొనుగోలు చేశారు. రఘురాం సిమెంట్స్ కంపెనీకే సున్నపురాయి లీజులు ఉన్నాయి. భారతి సిమెంట్స్ గా మారిన తర్వాత ఆ లీజుల్ని కూడా కంపెనీ వాడేసుకుంటోంది.

కేంద్రం గనుల విషయంలో చాలా స్పష్టమైన పాలసీ తీసుకుంది. ఓ కంపెనీ పేరుతో లీజులు తీసుకుని మరొకరు ఆ కంపెనీని టేకోవర్ చేస్తే లీజులు చెల్లవని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దరఖాస్తులు చేసుకుని ఉన్నా సరే.. అవి ల్యాప్స్ అవుతాయని స్పష్టం చేసింది. దీంతో భారతి సిమెంట్స్ లీజులు గందరగోళంగా పడ్డాయి. 2017లో ఏపీ ప్రభుత్వం రఘురామ్ సిమెంట్స్ కు ఇచ్చిన ప్రాథమిక అనుమతిని రద్దు చేసింది.
జగన్ అధికారంలోకి వచ్చాక లీజులను మళ్లీ తన కంపెనీ పేరుతో లీజులను పునరుద్ధరించుకునేందుకు ఓ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, అడ్వకేట్ జనరల్ ను పావుగా వాడుకున్నారు. న్యాయసలహా అంటూ లీజుల్ని పునరుద్ధరించేసుకున్నారు. నిబంధనలను అనుసరించాలని హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది.

అయినా న్యాయసలహా పేరుతో లీజుల్ని పునరుద్ధరించుకున్నారు. ఎన్నికలకు ముందు 2024 ఫిబ్రవరిలోనే లీజుల్ని పునరుద్ధరిస్తూ జీవోలు జారీ చేశారు. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు వెళ్లింది. కేంద్రం విచారణ చేయాలని రాష్ట్రానికి లేఖ రాసింది. అసలు విషయం బయటకు వచ్చింది. భారతి సిమెంట్స్ ను.. ప్రొడక్షన్ ప్రారంభం కాక ముందు 51శాతం వాటాను రెండువేల కోట్లకు వికాట్ అనే కంపెనీకి అమ్మేశారు. కానీ యాజమాన్యం ఇంకా జగన్ కుటుంబం చేతుల్లోనే ఉంది.

## ఇక రయ్ రయ్..టోల్‌గేట్లు ఉండవ్..




వాహనదారులకు ఇది గుడ్ న్యూస్. ఇక మీరు వాహనంపై వెళ్లేటప్పుడు టోల్ గేట్ల దగ్గర ఆగాల్సిన అవసరం లేదు. ఇక రయ్ రయ్ అంటూ నాన్ స్టాప్‌గా దూసుకెళ్లిపోవచ్చు. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ సిస్టమ్ ద్వారా కూడా నగదు అవసరం లేకుండా డైరెక్ట్‌గా టోల్ ఫీజు చెల్లించే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీని వల్ల టోల్ గేట్ వద్ద వేచిచూసే సమయం భారీగా తగ్గింది. అయినా పండుగల రద్దీ సమయంలో వాహనదారులు ఎక్కువగా ఉంటారు. ఇలాంటి సమయంలో ఫాస్టాగ్ స్కానర్ ద్వారా పేమెంట్ ప్రక్రియ పూర్తి చేసుకుని వెళ్లాలంటే ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోంది. ఇప్పుడు దీనికి కూడా చెక్ పడింది. ఇక మీరు టోల్ గేట్ల దగ్గర ఒక్క నిమిషం కూడా ఆగాల్సిన అవసరం ఉండదు.ఫాస్టాగ్ ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ ఆధారిత మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో టోల్ కలెక్షన్ సిస్టమ్ త్వరలో రాబోతుంది. ఈ సిస్టమ్ ద్వారా టోల్ గేట్ దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు. రోడ్లపై కొన్ని చోట్ల కెమెరాలతో కూడిన ప్రత్యేక స్ట్రక్చర్లు ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు నెంబర్ ప్లేట్లను స్కాన్ చేసి ఆటోమేటిక్‌గా టోల్ కట్ అయ్యేలా చేస్తాయి. దీని వల్ల మీరు ఒక్క నిమిషం కూడా ఎక్కడా ఆగే పని ఉండదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 11 టోల్ ప్లాజాల్లో ఈ తరహాలో పేమెంట్స్‌ను స్వీకరిస్తున్నారు. త్వరలో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చే అవకాశముంది.ఆటోమేటిక్ పేమెంట్స్ స్వీకరించే కాంట్రాక్ట్‌ను పలు టోల్ ప్లాజాల వద్ద జియో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ దక్కించుకుంది. ఈ మేరకు ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. డెడికేటెడ్ షార్ట్-రేంజ్ కమ్యూనికేషన్‌తో పాటు డియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్, గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ టెక్నాలజీలతో కలిసి ఈ కొత్త టోల్ వ్యవస్థ పనిచేస్తుంది. రానున్న రోజుల్లో ఈ కొత్త టోల్ వ్యవస్థ దేశవ్యాప్తంగా అమల్లోకి రానుందని తెలుస్తోంది. దీని వల్ల వాహనదారులకు సమయం ఆదా కానుంది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సర్వేయర్

**చిత్తూరు:** పుంగనూరు తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ. 20 వేలు లంచం తీసుకుంటూండగా ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా విలేజ్ సర్వేయర్ శ్రీరాములు పట్టుబడ్డాడు. మంగళం పంచాయతీలో 8గుంటల భూమి సర్వే కొరకు దరఖాస్తు చేసుకున్న ఉమాశంకర్, 15 రోజుల క్రితం మంగళం సచివాలంలో సర్వే కొరకు దరఖాస్తు చేసుకున్నారు. సర్వే సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.50 వేలు ఒప్పందం కుదుర్చుకుని రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు...

## సీతాగొందిలో ఉద్రిక్తత పోలీసులపై రాళ్ల దాడి

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలో జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీతాగొంది గ్రామ పంచాయతీ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో బుధవారం సాయంత్రం గ్రామస్థులు, పోలీసుల మధ్య ఘర్షణ నెలకొంది.
ఓట్ల లెక్కింపులో వివాదం తలెత్తడంతో ఆందోళనకు దిగిన గ్రామస్థులను చెదరగొట్టేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో గ్రామస్థులు పోలీసు వాహనాలపై రాళ్లు రువ్వడంతో రెండు పోలీసు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఘటనలో ఎస్ఐ పురుషోత్తం తలకు గాయాలయ్యాయి.
అలాగే గ్రామస్థులను చెదరగొట్టే ప్రయత్నంలో ఓ వ్యక్తి మురికి కాలువలో పడటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు.గురువారం ఉదయం కుడా గ్రామంలో పోలీసులు భారీగా మోహరించారు.

## కేటీఆర్‌కు కవితపై ప్రేమ ఎంత ఉందా..లేదా?



భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా కవితను టార్గెట్ చేసుకుని తమ పార్టీకి ఎంత నష్టం చేయాలో అంత నష్టం చేస్తోంది. కొత్తగా కేటీఆర్ కు కవితపై ప్రేమ ఉందా లేదా అన్న డిబేట్ ను ప్రారభించింది. అంత అవసరం ఏముందో కానీ.. జాగృతి సోషల్ మీడియా గట్టిగానే కౌంటర్ ఇస్తూ.. విషయాన్ని పెద్దది చేస్తున్నారు.కవిత ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనను బీజేపీ జైల్లో పెడితే కేటీఆర్ కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ ఆరోపణలకు బీఆర్ఎస్ సోషల్మీడియా ఉలిక్కిపడి స్పందించింది. కవితను అరెస్టు చేయడానికి వచ్చినప్పుడు కేటీఆర్ అడ్డం పడ్డారని అప్పటి వీడియోలు చూపిస్తున్నారు. కానీ జాగృతి సోషల్ మీడియా మాత్రం అదంతా డ్రామానేనని.. కవితను త్వరగా జైలుకుపంపాలని ఈడీకి చెప్పారని.. జైలుకు తీసుకెళ్లేందుకు కారులో ఎక్కించుకున్న తరవాత హరీష్ రావు,కేటీఆర్ నవ్వుకున్నారని వీడియోలు పెట్టారు. కేటీఆర్ఎప్పుడూ కవితపై ప్రేమాభిమానాలు చూపించలేదని అంటున్నారు.జాగృతి కార్యకర్తలు కొత్త కొత్త విషయాలు బయట పెడుతూండటంతో.. కేటీఆర్ మొదటి నుంచి కవితపై అంత సానుకూలంగా లేరన్నప్రచారం ప్రారంభమవుతోంది. కేటీఆర్ తన సోదరిపై ఎంతో ఆప్యాయంగా ఉంటారని నమ్మించేందుకు బీఆర్ఎస్ సోషల్ మీడియా తంటాలు పడుతోంది. కానీ ఇలాంటి చర్చ పెట్టి కేటీఆర్ పై కొత్త అనుమానాలు రేకెత్తించడంలో మాత్రం.. బీఆర్ఎస్ సోషల్ మీడియా సక్సెస్ అయింది. ఇదంతా ఆ పార్టీకి అవసరం లేని వివాదాలు తెచ్చి పెట్టడానికి తప్ప దేనికీ ఉపయోగపడవు.

# ఎవరూ చెప్పని విజయ రహస్యం



కార్పొరేట్ సంస్థల్లో కొలువులు ఆశించే యువతలో ఎక్కువ మందికి తగిన విద్యార్హతలూ, నైపుణ్యాలూ ఉండటంతో నియామక పత్రాలు చేతికందుతున్నాయి. అయితే ఉద్యోగంలో చేరిన తర్వాత కొంత మందే ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. మిగిలినవారు ఉన్న స్థితి నుంచి ముందుకెళ్ల లేకపోవడానికి ప్రధాన కారణం 'అలిఖిత నాయకత్వ లక్షణాలను' అర్థం చేసుకోలేకపోవడమే. ఇవి పాఠ్య పుస్తకాల్లో ఉండవు. అధికారిక శిక్షణలోనూ నేర్పించరు. అనుభవం, నిశిత పరిశీలనల ద్వారా తెలుసుకోవాలి.

**మన్నించే లక్షణం**

జట్టుగా పనిచేస్తున్నప్పుడు కొన్ని సార్లు తప్పులు దొర్లడం సహజం. అందుకు బాధ్యులు దాన్ని సరిదిద్దుకున్న తర్వాత వారిని తప్పుచేసే ఉద్యోగి అనే ద ృష్టికోణంలో చూడకూడదు. పూర్తిగా విశ్వసించగలిగితే, ఆ ఉద్యోగి మరింత ఉత్సాహంతో పనిచేయడం వీలవుతుంది. పొరపాటును పదేపదే గుర్తుచేస్తే, అభద్రతా భావంతో రిస్క్ తీసుకోవడం మానేస్తారు. బ ృంద సారథి తనను మన్నించారని భావించినప్పుడు, ఆ ఉద్యోగి నైపుణ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించగలుగుతారు. ఒక సాఫ్ట్‌వేర్ సంస్థలో రాధిక ట్రెయినీగా చేరింది. ఆమెకు కేటాయించిన ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్‌లో జరిగిన చిన్న పొరపాటు కారణంగా క్లయింట్‌కు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. టీమ్ లీడర్ రాధిక అనుసరించిన పని పద్ధతినీ, క్లయింట్‌కు ఆర్థిక నష్టం కలగడానికి దారితీసిన కారణాలనూ విశ్లేషించారు. ఆర్థిక నష్టానికి కారణమైన పని విధానాన్ని సరిదిద్దే ప్రణాళికను ఆమెకు అర్థమయ్యేలా వివరించి, క్లయింట్‌కు జరిగిన నష్టాన్ని జట్టు సమావేశాల్లో ప్రస్తావించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఆమె చేసిన తప్పు గురించి ఆలోచిస్తూ కుంగిపోకుండా మరింత బాధ్యతతో, జాగ్రత్తగా విధులు నిర్వర్తించింది. రాధిక పని విధానాన్ని పరిశీలించిన టీమ్ లీడర్ మరో రెండు నెలల తర్వాత మరింత కీలకమైన అంతర్గత ప్రాజెక్ట్‌కు నాయకత్వం వహించే అవకాశం కల్పించారు. ఈ పరిణామం ఆమె సామర్థ్యంపై టీమ్ లీడర్‌కు ఉన్న విశ్వాసాన్ని నిరూపించింది. ఊహించని అవకాశం రావడంతో ఆమె అంకితభావంతో పనిచేసి, ఆ ప్రాజెక్టును విజయవంతం చేసింది.

**నాయకుడి మన్నించే లక్షణంతో ఉద్యోగి ఆత్మవిశ్వాసం, సంస్థ పట్ల విధేయత మరింత పెరుగుతాయి.**

**ప్రతిఫలం ఆశించని మద్దతు**

నిజమైన నాయకత్వమంటే టీమ్‌కు ఒక రక్షణ కవచంలా నిలవడమే. ఎదురు చూడని సందర్భాల్లో ఉద్యోగులకు మీరందించే మద్దతు ఎంతో విలువైంది. టీమ్ సభ్యులపై క్లయింట్ అసంత ృప్తిగా ఉన్నా, సీనియర్ మేనేజ్‌మెంట్ నుంచి సమస్యలు ఎదురైనా.. బ ృందాన్ని రక్షించడానికి ప్రాధాన్యం ఇవ్వడం సమర్థ నాయకుడి లక్షణం. ఉద్యోగులకు మద్దతు ఇవ్వడం కర్తవ్యంగా భావించినవారే నాయకులు.

ఈ అలిఖిత నాయకత్వ లక్షణం ఉద్యోగుల్లో భద్రతా భావాన్నీ, సంస్థ పట్ల విధేయతనూ పెంచుతుంది.

**అన్నీ మీరే కావద్దు**

నిర్ణయాలు తీసుకోవడం నాయకత్వ లక్షణాల్లో ప్రధానమైన అంశం. అయితే వాటిని ఎవరు తీసుకోవాలని నిర్ణయించడం అంతకంటే విలువైంది. ప్రభావవంతమైన నాయకులు ప్రతి నిర్ణయం వెనకా వారే ఉండాలనుకోరు. సమస్యకు దగ్గరగా ఉన్నవారే సరైన పరిష్కారాన్ని సూచించగలరన్న సత్యాన్ని గుర్తించగలగడం సమర్థ నాయకుల లక్షణం. నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినప్పుడు, 'నేను నిర్ణయం తీసుకునే వ్యక్తిని కాను, సరైన వ్యక్తి ఎవరో నిర్ణయించే వ్యక్తిని' అని భావించేవారు గొప్ప నాయకులవుతారు. ఫలితంగా బృందంలోని ప్రతి సభ్యుడిలోనూ యాజమాన్య భావన పెరుగుతుంది.

నాయకత్వ బాధ్యతను 'ఇతరులను శక్తిమంతం చేసే అవకాశంగా' చూడగలిగే లక్షణం ఉన్నవారు మంచి నాయకులుగా విజయం సాధించగలరు.

రాహుల్ ఒక ఐటీ సంస్థలో టీమ్ లీడర్. బ ృందంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చూపేవాడు. మొదట్లో టీమ్ సభ్యులు అతడిని హీరోగా భావించేవారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపడంతో క్రమేణా సభ్యులు సొంత నిర్ణయాలు తీసుకొనే శక్తినీ, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయారు. సమస్యను అర్థం చేసుకున్న రాహుల్ బ ృందానికి నిర?యాధికారాన్ని అప్పగించి, వారిని అనుచరుల స్థాయి నుంచి భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దాడు. కార్పొరేట్ సంస్థల్లో నేర్చుకోవలసిన పాఠాలు మీ ఉద్యోగ వివరణ పత్రం (జాబ్ డిస్క్రిప్షన్)లో ఉండవు. పై అధికారులూ, విజయవంతమైన సహోద్యోగులూ 'ఏం మాట్లాడుతున్నారు', 'ఎలా ప్రవర్తిస్తున్నారు' అన్న అంశాలను గమనించండి. ఈ లక్షణాలను అలవరచుకుంటే మీరు సమర్థ నాయకుడిగా ఎదగగలరు. సాంకేతిక నైపుణ్యాలు మిమ్మల్ని ఉద్యోగంలో నిలబెడితే, అలిఖిత నాయకత్వ లక్ష్యాలు కార్పొరేట్ ఉద్యోగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహకరిస్తాయి.

**వ్యూహాత్మక విశ్లేషణ**

ఎంబీఏ చదివి ఒక సంస్థలో ట్రెయినీగా చేరిన వినయ్ అక్కడ ఉద్యోగుల వలస పెద్ద సమస్యగా ఉందని టీమ్ మీటింగ్‌లో విన్నాడు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా వ్యూహాత్మక పరిష్కార మార్గాలు అన్వేషించే ప్రయత్నంలో భాగంగా స్వచ్ఛందంగా బాధ్యత తీసుకోవాలని సభ్యులకు టీమ్ లీడర్ అవకాశం ఇచ్చారు. సీనియర్స్ ఎవరూ ముందుకు రాకపోయినా, తాను పరిష్కరిస్తానని వినయ్ బాధ్యత తీసుకున్నాడు. ప్రతి ఉద్యోగితోనూ మాట్లాడి.. మెంటర్‌షిప్, తగిన శిక్షణ అందించాలని మేనేజ్‌మెంట్‌కు ప్రతిపాదించి ఆమోదింపచేశాడు. ఈ చర్యతో టీమ్‌లోని ప్రతి ఒక్కరి పనికీ గుర్తింపు వచ్చి సంస్థలో ఉద్యోగుల వలసలు తగ్గి, ఉత్పాదకత పెరిగింది.

ఉద్యోగులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపడితే వారు అంకిత భావంతో పనిచేసేలా చేయవచ్చని వినయ్ నిరూపించాడు. అతడిలో ఉన్న నాయకత్వ లక్షణాలను గుర్తించిన యాజమాన్యం టీమ్ లీడర్‌గా పదోన్నతి కల్పించింది.

# గర్భిణి మీద 'టార్చ్'

గర్భంలోని పిండం, పుట్టిన శిశువు సరిగా ఎదగటంలో తల్లి ఆరోగ్యమే కీలకం. గర్భధారణ సమయంలో తలెత్తే ఎలాంటి ఇన్‌ఫెక్షన్లయినా బిడ్డ మీద విపరీత ప్రభావం చూపొచ్చు. టార్చ్ (టీఓఆర్‌సీహెచ్) ఇన్‌ఫెక్షన్లు మరింత ప్రమాదకరం. అందుకే వీటిని ముందుగానే గుర్తించటం చాలా ముఖ్యం. ఇందుకు తేలికైన రక్త పరీక్ష ఎంతగానో తోడ్పడుతుంది. ఇంతకీ దీని ప్రాధాన్యమేంటి? ఎవరికి అవసరం? ఎలా ఉపయోగపడుతుంది?

గర్భంలోని పిండం, పుట్టిన శిశువు సరిగా ఎదగటంలో తల్లి ఆరోగ్యమే కీలకం. గర్భధారణ సమయంలో తలెత్తే ఎలాంటి ఇన్‌ఫెక్షన్లయినా బిడ్డ మీద విపరీత ప్రభావం చూపొచ్చు. టార్చ్ (టీఓఆర్‌సీహెచ్) ఇన్‌ఫెక్షన్లు మరింత ప్రమాదకరం. అందుకే వీటిని ముందుగానే గుర్తించటం చాలా ముఖ్యం. ఇందుకు తేలికైన రక్త పరీక్ష ఎంతగానో తోడ్పడుతుంది. ఇంతకీ దీని ప్రాధాన్యమేంటి? ఎవరికి అవసరం? ఎలా ఉపయోగపడుతుంది?

గర్భిణులకు సాధారణంగానే రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. దీంతో ఇన్‌ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది. అందువల్ల జాగ్రత్త తప్పనిసరి. ముఖ్యంగా టార్చ్ ఇన్‌ఫెక్షన్ల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. టార్చ్ అంటే? ఇన్‌ఫెక్షన్ల తొలి అక్షరాల సముదాయం. టి (టాక్సోప్లాస్మోసిస్), ఓ (హెచ్‌ఐవీ, సిఫిలిస్, పార్వోవైరస్ వంటి ఇతర ఇన్‌ఫెక్షన్లు), ఆర్ (రుబెల్లా), సీ (సైటోమెగాలో వైరస్), హెచ్ (హెర్పిస్ సింప్లెక్స్ వైరస్).. వీటన్నింటినీ స్ఫురించేలా ఈ పేరు పెట్టారన్నమాట. ఇవి గర్భధారణ సమయంలో, కాన్పు సమయంలో తల్లి నుంచి బిడ్డకు సంక్రమించే ప్రమాదముంది. జబ్బులను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి పిండానికి ఉండదు కాబట్టి టార్చ్ ఇన్‌ఫెక్షన్లు గర్భధారణ సమయంలో చిక్కులు కలిగించొచ్చు. పిండం సరిగా ఎదగకపోవచ్చు. అవయవ లోపాలతో పుట్టొచ్చు. ఇన్‌ఫెక్షన్ల రకాలు, ఎదుగుతున్న సమయంలో వాటికి ఎంత సమయం వరకూ గురయ్యారనే దాన్ని బట్టి దుష్పరిణామాలు ఆధారపడి ఉంటాయి. గర్భం ధరించిన తొలిదశలో ఇవి దాడి చేస్తే మరింత ఎక్కువ నష్టం కలగొచ్చు. ఇక్కడే వీటిని గుర్తించే టార్చ్ పరీక్ష ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

**ఇదెలా ఉపయోగపడుతుంది?**

ఇన్‌ఫెక్షన్ల బారినపడ్డప్పుడు వాటిని ఎదుర్కోవటానికి శరీరం కొన్ని యాంటీ బాడీలను సృష్టించుకుంటుంది. వీటిని గుర్తించటమే టార్చ్ పరీక్ష ప్రత్యేకత. గర్భిణికి గానీ పిండానికీ గానీ ఇన్‌ఫెక్షన్ల లక్షణాలుంటే ఈ పరీక్ష చేస్తారు. తల్లికి ఇటీవలే ఇన్‌ఫెక్షన్ సోకిందా? ఇంతకుముందు ఎప్పుడైనా సోకిందా? అసలు జబ్బే లేదా? అనేవి ఇందులో తెలుస్తాయి. కాన్పు తర్వాత తల్లికి లేదా శిశువుకు ఇన్‌ఫెక్షన్ సోకినట్టు అనుమానించినప్పుడూ ఈ పరీక్ష చేస్తారు.

గర్భిణుల్లో అనుమానించేదెలా?

మామూలుగా గర్భిణులకు చేసే అల్ట్రాసౌండ్ స్కాన్‌లో పిండం ఇన్‌ఫెక్షన్‌కు సంబంధించిన సూచికలు ఉన్నట్టయితే అనుమానిస్తారు. కొన్నిసార్లు జ్వరం, చర్మం మీద దద్దు వంటి లక్షణాలతోనూ జబ్బులను పోల్చుకోవచ్చు. ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నవారికి గర్భిణులు సన్నిహితంగా ఉన్నప్పుడు లక్షణాలేవీ లేకపోయినా అనుమానించాల్సి ఉంటుంది.

గర్భస్థ శిశువులో అనుమానించేదెలా?

**పిండం ఎదుగుదల సరిగా లేనప్పుడు.**

స్కాన్ పరీక్ష చేసినప్పుడు కొన్నిసార్లు కడుపు భాగంలో ప్రకాశవంతమైన గీతల వంటి ఆకారాలు కనిపించొచ్చు. ఇవి



రుబెల్లా ఇన్‌ఫెక్షన్‌కు సంకేతం కావొచ్చు.

గుండెలో లోపాలు.. ముఖ్యంగా పల్మనరీ కవాటం సంకోచించటం, గోడల మధ్య పొరలో రంధ్రం ఉండటం.

పిండం ఉబ్బటం (ఫీటల్ హైడ్రాప్స్). పార్వోవైరస్ ఇన్‌ఫెక్షన్ మూలంగా రక్తహీనత తలెత్తి పిండం శరీరమంతంటా ద్రవాలు పేరుకుపోతాయి. దీంతో పిండం ఉబ్బుతుంది.

**కాన్పు తర్వాత కూడా**

పుట్టిన తర్వాత శిశువులో ఇన్‌ఫెక్షన్లకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే తల్లీ, బిడ్డా ఇద్దరికీ పరీక్ష అవసరమవుతుంది. ఆ లక్షణాలు ఇవీ..

తల్లి కడుపులో పిండం క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఆయా నెలల్లో ఉండాల్సిన దాని కన్నా చాలా తక్కువ సైజుతో బిడ్డ పుట్టినప్పుడు.

వినికిడి లోపించటం, మానసిక ఎదుగుదల తగ్గటం.

మూర్ఛ.

పుట్టుకతో గుండె లోపాలు.

శుక్లాలు.

కాలేయం, ప్లీహం పెద్దగా ఉండటం.

ప్లేట్‌లెట్ల సంఖ్య తక్కువగా ఉండటం.

కామెర్లు.

**ఎవరికి అవసరం?**

గర్భిణులందరికీ టార్చ్ పరీక్ష అవసరం లేదు. కాబట్టి దీన్ని ఎవరికి చేయాలనేది గుర్తించటం చాలా ముఖ్యం. గైనకాలజిస్ట్, పిండానికి చికిత్స చేసే నిపుణులు, మైక్రోబయాలజిస్ట్ కలిసి ఎవరికి పరీక్ష అవసరమో నిర్ణయిస్తారు. ఇప్పుడు ఆయా ఇన్‌ఫెక్షన్లను వేర్వేరుగా గుర్తించే పీసీఆర్ వంటి పరీక్షలూ ఉన్నాయి. మైక్రో బయాలజిస్ట్ సలహా మేరకు వీటిని చేయాల్సి ఉంటుంది. ఇన్‌ఫెక్షన్ తొలిదశలో సూక్ష్మక్రిముల కల్చర్ లేదా యాంటీజెన్‌లను గుర్తించే పరీక్షలూ అవసరమవ్వచ్చు.

టార్చ్ ఇన్‌ఫెక్షన్లు ఎలా సోకుతాయి?

**టాక్సోప్లాస్మోసిస్:** ఇది పరాన్నజీవితో తలెత్తుంది. సరిగా ఉడికించని మాంసం లేదా పిల్లి మలం ప్రభావానికి గురికావటం వల్ల సోకుతుంది.

**హెచ్‌ఐవీ, సిఫిలిస్:** లైంగిక సంపర్కం, వైరస్‌తో కూడిన రక్తం వంటి వాటితో సంక్రమిస్తాయి.

**పార్వోవైరస్:** ఇది పెంపుడు జంతువుల నుంచి సంక్రమించే ఇన్‌ఫెక్షన్. ఇది జలుబు మాదిరిగా శ్వాస, దగ్గు, లాలాజలం ద్వారా ఒకరి నుంచి మరొకరికి అంటుకుంటుంది. రక్తం ద్వారానూ వ్యాపించొచ్చు.

రుబెల్లా: ఇప్పుడు చాలామంది రుబెల్లా టీకా వేయించు కుంటున్నారు. అందువల్ల ఇది అరుదనే చెప్పుకోవచ్చు. అయితే చిన్నప్పుడు ఎంఎంఆర్ టీకా వేయించుకోకపోతే తల్లి నుంచి బిడ్డకు సంక్రమించొచ్చు.

సైటోమెగాలో వైరస్: ఇదోరకం హెర్పిస్ వైరస్. ఇది లాలాజలం, ఇతర శరీర స్రావాల ద్వారా వ్యాపిస్తుంది.

హెర్పిస్ సింప్లెక్స్ వైరస్: ఇది ప్రధానంగా ఒకరి చర్మానికి మరొకరి చర్మం నేరుగా తాకటం ద్వారా సంక్రమిస్తుంది.

ఫలితాల అర్థమేంటి?

టార్చ్ పరీక్ష ఫలితాలను పాజిటివ్ లేదా నెగెటివ్‌గా సూచిస్తారు. ఆయా సూక్ష్మక్రిములకు సంబంధించిన ఐజీజీ, ఐజీఎం యాంటీబాడీలు ఉన్నట్టయితే పాజిటివ్‌గా, లేకపోతే నెగెటివ్ ఫలితం కనిపిస్తుంది.

గర్భిణుల్లో ఐజీఎం యాంటీబాడీలు ఉన్నట్టయితే అప్పుడు ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నారని అర్థం.

ఐజీజీ యాంటీబాడీ ఉండి, ఐజీఎం లేనట్టయితే అప్పుడు ఇన్‌ఫెక్షన్ చురుకుగా లేదన్నమాట.

ఐజీజీ యాంటీబాడీ ఉంటే గతంలో ఏదో ఒక టార్చ్ ఇన్‌ఫెక్షన్ బారినపడి ఉండొచ్చనే దానికి సంకేతం. ఇప్పుడు దాన్ని ఎదుర్కొనే రోగ నిరోధకశక్తిని సంతరించుకున్నారని భావిస్తారు.

ఒకసారి పరీక్ష చేశాక రెండు వారాల తర్వాత మరోసారి పరీక్ష చేసి చూస్తారు. రెండో పరీక్షలో ఐజీజీ యాంటీబాడీ మోతాదులు పెరిగినట్టయితే ఇటీవల ఇన్‌ఫెక్షన్ బారినపడినట్టు భావిస్తారు. ఒకవేళ రెండోసారి పరీక్షలో యాంటీబాడీల మోతాదులు పెరగకపోతే గర్భిణికి గతంలో ఇన్‌ఫెక్షన్ వచ్చి ఉండొచ్చని, ఇప్పుడు దాన్ని ఎదుర్కోవటానికి రోగనిరోధకశక్తిని సంతరించుకొని ఉండొచ్చని అనుకోవచ్చు.

# నడుము జాగ్రత్త సుమా

మనల్ని నిటారుగా ఉంచేది, తేలికగా కదలటానికి తోడ్పడేది వెన్నెముకే. అయినా దీన్ని పెద్దగా పట్టించుకోం. ఇష్టమున్నట్టుగా కూర్చుంటాం, లేస్తుంటాం. ఎడాపెడా బరువులు ఎత్తేస్తుంటాం. ఏదైనా నొప్పి పుట్టేంతవరకూ అసలు వెన్నెముక ఉందన్న సంగతే మరచిపోతుంటాం. మొదట్లో నొప్పి కొద్దిగానే ఉండొచ్చు. ఏదో ఒక వైపునకు వంగినప్పుడో, తిరిగినప్పుడో నొప్పిగా అనిపించొచ్చు. క్రమంగా తీవ్రమై, పనులు చేసుకోవటానికీ ఇబ్బంది కలగొచ్చు.

మనల్ని నిటారుగా ఉంచేది, తేలికగా కదలటానికి తోడ్పడేది వెన్నెముకే. అయినా దీన్ని పెద్దగా పట్టించుకోం. ఇష్టమున్నట్టుగా కూర్చుంటాం, లేస్తుంటాం. ఎడాపెడా బరువులు ఎత్తేస్తుంటాం. ఏదైనా నొప్పి పుట్టేంతవరకూ అసలు వెన్నెముక ఉందన్న సంగతే మరచిపోతుంటాం. మొదట్లో నొప్పి కొద్దిగానే ఉండొచ్చు. ఏదో ఒక వైపునకు వంగినప్పుడో, తిరిగినప్పుడో నొప్పిగా అనిపించొచ్చు. క్రమంగా తీవ్రమై, పనులు చేసుకోవటానికీ ఇబ్బంది కలగొచ్చు.

**పెద్ద సమస్యే**

నడుం నొప్పి తరచూ చూసేదే. 30-50 ఏళ్ల వయసువారిలో సుమారు 20% మంది ఏదో ఒక సమయంలో నడుం నొప్పిని అనుభవించినవారే. అన్ని వృత్తుల్లోనూ గైర్హాజరీకి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ప్రపంచవ్యాప్తంగా నడుం నొప్పి సమస్య బారినపడుతున్నవారి సంఖ్య పెరుగుతూనే వస్తోంది.

జీవనశైలి మారటంతో..

**రకరకాల జీవనశైలి అంశాలు నడుం నొప్పికి దారితీస్తున్నాయి.**

శారీరక శ్రమ తగ్గటం

ఊబకాయం


కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, మొబైల్ ఫోన్లు చూస్తూ గంటల కొద్దీ ముందుకు వంగటం

భంగిమకు సరిపడిన కుర్చీలు, టేబుళ్ల వంటివి వాడకపోవటం

ఇలాంటివి పెద్దవారిలోనే కాదు, పిల్లల్లోనూ నడుం నొప్పికి కారణమవుతున్నాయి.

**మహిళలకు మరింత ముప్పు**

నడుం నొప్పి ముప్పు మహిళలకు ఎక్కువ. గర్భధారణ సమయంలో శరీరాన్ని నిటారుగా ఉంచుకునే క్రమంలో భంగిమ దెబ్బతింటుంది. హార్మోన్ల మార్పులు.. ముఖ్యంగా రిలాక్సిన్ అనే హార్మోన్ విడుదల కావటం వల్ల కండరాలు, కండర బంధనాలు బలహీన మవుతాయి.



కాన్పు తర్వాత తగిన వ్యాయామాలు చేయకపోతే తాత్కాలికంగా మొదలైన నడుం నొప్పి క్రమంగా దీర్ఘకాల సమస్యగానూ మారుతుంది.

పెద్ద పెద్ద బరువులు ఎత్తే కార్మికులకూ నడుం దెబ్బతినే ప్రమాదముంది.

రోజూ వ్యాయామం చేయనివారు సూట్‌కేస్, నీళ్ల బకెట్ వంటి బరువులను హఠాత్తుగా ఎత్తటమూ నడుం నొప్పికి దారితీయొచ్చు. ఇలాంటి సమయాల్లో పడే ఒత్తిడిని తట్టుకోవటానికి శరీరం సిద్ధంగా లేకపోవటం వల్ల తీవ్రమైన నొప్పి పుడుతుంది.

**కారణాలేంటి?**

సరైన పద్ధతిలో బరువులు ఎత్తక పోవటం.

భంగిమ దెబ్బతినటం.

వయసుతో పాటు వెన్నెముక, పూసల మధ్య డిస్కులు అరగటం. ఫలితంగా వెన్నుపాము లేదా నాడుల మీద ఒత్తిడి పడుతుంది. చుట్టుపక్కల ఎముకలు, కండరాలు, కండర బంధనాల వంటివి నాడులను ఒత్తిడి గురి చేయటమూ కారణం కావొచ్చు. దీంతో కిందికి కాళ్లలోకీ నొప్పి (సయాటికా) విస్తరిస్తుంది.

మూత్రకోశ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీలో రాళ్లు కూడా నడుం నొప్పికి దారితీయొచ్చు.

**నివారణ మార్గముంది**

బరువును అదుపులో ఉంచుకోవాలి. ఎత్తు, బరువు నిష్పత్తి (బీఎంఐ) 25, అంతకన్నా తక్కువగా ఉండేలా చూసుకోవాలి.

క్రమం తప్పకుండా యోగాసనాలు లేదా కండరాలను సాగదీసే వ్యాయామాలు చేయాలి. ఇవి బరువును తగ్గించనప్పటికీ కదలికలు సాఫీగా సాగటానికి, భంగిమ సజావుగా, శరీరం స్థిరంగా ఉండటానికి తోడ్పడతాయి.

కడుపు, వీపు భాగంలోని కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు చేయాలి.

బరువులను సరైన పద్ధతిలో ఎత్తాలి. నడుమును తిన్నగా ఉంచుతూ.. మోకాళ్లను వంచి, చేతులతో వస్తువులను పట్టుకొని పైకి లేపాలి.

ఎత్తు మడమల చెప్పులు ధరించొద్దు. ఇవి భంగిమను దెబ్బతీస్తాయి.

సిగరెట్ల జోలికి వెళ్లొద్దు. పొగ తాగితే వెన్నెముక, కండరాలకు రక్త సరఫరా తగ్గుతుంది, దెబ్బతిన్న భాగాలు కోలుకోవటం నెమ్మదిస్తుంది.

**చికిత్స ఏంటి?**

నడుం నొప్పికి తొలిదశలో గృహ వైద్యం సమర్థంగా పనిచేస్తుంది. తగినంత విశ్రాంతి తీసుకోవటం, వేడితో కాపడం లేదా ఐస్ అద్దటం, క్యాప్‌సైసిన్ వంటి వాటితో కూడిన పూత మందులు, నెమ్మదిగా నడుమును సాగదీయటం, నొప్పి మందులు మేలు చేస్తాయి. అయితే జ్వరం, మొద్దుబారటం, సూదులతో పొడుస్తున్నట్టు అనిపించటం, కాళ్లలోకి నొప్పి పాకటం, కాళ్లు బలహీనం కావటం వంటి లక్షణాలుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. శారీరక లక్షణాలను పరిశీలించి అవసరాన్ని బట్టి రక్త, ఎక్స్‌రే, సీటీ లేదా ఎంఆర్ఐ పరీక్షలు చేయిస్తారు. నాడుల ద్వారా విద్యుత్ సంకేతాలు ఎంత త్వరగా ప్రసరిస్తున్నాయో తెలిపే పరీక్ష కూడా చేయించొచ్చు. కొన్నిసార్లు పరీక్షల్లో ఎలాంటి కారణమూ బయటపడకపోవచ్చు. దీనికి చికిత్స చేయటం కష్టమవుతుంది కూడా. సాధారణంగా నొప్పి తగ్గించే, కండరాలను వదులు చేసే మందులు ఉపయోగపడతాయి. కొందరికి కొద్ది మోతాదులో కుంగుబాటు మందులూ అవసరమవ్వచ్చు. వీటితో ఉపశమనం కలగకపోతే చివరి మార్గంగా శస్త్రచికిత్స చేస్తారు.

# మల్టీప్లెక్స్ దోపిడీ వల్లే OTTలకు దగ్గరయ్యారు!

సినిమా రంగం ఎగ్జిబిషన్ విధానాలపై చాలా ఆధారపడి ఉంది. కానీ ఎగ్జిబిషన్ రంగం నానాటికీ దిగజారుతోంది. ప్రజల్ని థియేటర్లకు రప్పించే వ్యూహంలో లోపమే దీనికి కారణమా? పబ్లిక్ ని దోపిడీకి గురి చేయడం వల్లనే వారు థియేటర్ల వరకూ రాకుండా ఓటీటీలు, బుల్లితెరను ఆశ్రయిస్తున్నారా? అన్నది విశ్లేషించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. చాలా మంది విమర్శకులు మల్టీప్లెక్స్ ల దోపిడీని నిరంతరం విమర్శిస్తూనే ఉన్నారు. థియేటర్ కి వెళితే ఐదురుగు సభ్యులున్న కుటుంబం 3000 నుంచి 5000 దోపిడీకి గురవ్వాలా? అనే ప్రశ్న ప్రతిసారీ తలెత్తుతోంది. అంత పెద్ద మొత్తాన్ని వీకెండ్ లో వినోదం కోసం మెజారిటీ భాగం సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఖర్చు చేయగలవా? అనేది జవాబు లేని ప్రశ్నగా మిగిలింది. సినిమా టికెట్ ధరలతో పాటు తిండి పదార్థాలు, కోలాలు, కాఫీల ధరలు విస్తుపోయేలా చేస్తున్నాయి. ఒక కాఫీ తాగడానికి రూ.350 ఖర్చు చేయాలా? ఒక కోక్ తాగడానికి 400 ఎందుకు ఇవ్వాలి? పాప్ కార్న్ కోసం 320 చెల్లించుకోవాలా? లేదా వాటర్ బాటిల్ కోసం 50 రూపాయలు, 2 సమోసాల కోసం రూ.100 చెల్లించాల్సి రావడాన్ని ఏ తరహా దోపిడీగా చూడాలి. ఇంచుమించు ఇవే విషయాలను నిలదీసారు నటుడు శివాజీ. అతడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కాఫీ కోసం వెళితే 350 దోచేస్తున్నారు? ఇంటిల్లిపాదీ దాంతో కాఫీ తాగొచ్చు కదా! అందుకే జనం ఓటీటీల్లో సినిమాలు చూస్తున్నారని థియేటర్లకు రావడానికి భయపడుతున్నారని విమర్శించారు. ఇదొక్కటే కాదు... నెమ్మదిగా మల్టీప్లెక్సుల్ని మద్యం దుకాణాలుగా మార్చి కమర్షియల్ గా దండుకోవాలని చూస్తున్నారని కూడా శివాజీ సూటిగా విమర్శించారు. పీవీఆర్ సహా చాలా మల్టీప్లెక్స్ బ్రాండ్లు థియేటర్లలోనే మద్యం అమ్ముకునేందుకు అనుమతులు కోరుతూ ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్నాయి. దానికి ఓకే చెబితే ఇక ప్రజలు అన్నివిధాలా దోపిడీకి గురవుతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఎగ్జిబిషన్ రంగంలో లోపాల గురించి మాట్లాడటానికి శివాజీ లాంటి నటులు వెనకాడాల్సిన పని లేదు. ఎగ్జిబిషన్ రంగంలో కర్ఫీఫ్ వేసిన వాళ్లు కనీసం సినిమాలు చూడటానికి జనం థియేటర్లకు వచ్చేలా ఏం మార్పులు చేయాలో ఆలోచిస్తే బావుంటుంది. ముఖ్యంగా థియేటర్లకు మాత్రమే వచ్చి సినిమాలు చూసే జనాల శాతం, సమూహాల శాతం పెంచడానికి ఎలాంటి ఆలోచనలు చేయాలో కూడా నిపుణులు సూచిస్తే ఇంకా బావుంటుంది. ముఖ్యంగా సంఘంలో మెజారిటీ భాగం సామాన్యులు, మధ్య తరగతి ప్రజలే కాబట్టి వారిని థియేటర్లకు రప్పించే వ్యూహాలను ఎగ్జిబిషన్ రంగం అనుసరిస్తే బావుంటుందని సూచిస్తున్నారు.





బాంధవి శ్రీధర్ కలలు కనే షూట్ అందం మరియు కళాత్మక తను మిళితం చేస్తుంది

# ప్రదీప్ రంగనాథన్.. మళ్లీ అదే రూట్లో..

తమిళ ఇండస్ట్రీలో సెన్సేషన్ క్రియేట్ చేసిన పేరు ప్రదీప్ రంగనాథన్. 'లవ్ టుడే' సినిమాతో ఒక్కసారిగా సౌత్ ఇండియా మొత్తం తన వైపు చూసేలా చేసుకున్నాడు. ఆ సినిమాతో దర్శకుడిగా, హీరోగా డ్యూయల్ రోల్ లో అద్భుతమైన విజయాన్ని అందుకున్నాడు. అయితే ఆ తర్వాత దర్శకత్వాన్ని పక్కన పెట్టి పూర్తిగా నటనపైనే ఫోకస్ పెట్టాడు. ఇప్పుడు మళ్ళీ తన పాత రూట్ లోకి వచ్చి డైరెక్షన్ చేయడానికి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది.

లవ్ టుడే తర్వాత ప్రదీప్ హీరోగా బిజీ అయిపోయాడు. డ్రాగన్, డ్యూడ్ వంటి సినిమాలతో వరుస విజయాలను అందుకున్నాడు. ఎల్ఐకే అనే సినిమా కూడా త్వరలోనే రానుంది. కేవలం దర్శకుడిగానే కాకుండా, ఒక పక్కా కమర్షియల్ హీరోగా కూడా తాను



పనికివస్తానని ఈ సినిమాలతో నిరూపించుకున్నాడు. కానీ అభిమానులు మాత్రం ఆయనలోని దర్శకుడిని చాలా మిస్ అవుతున్నారు. అప్పట్లో చిన్న సినిమాగా వచ్చిన లవ్ టుడే బాక్సాఫీస్ దగ్గర ఏకంగా 100 కోట్లు వసూలు చేసింది. యూత్ పల్స్ పట్టుకోవడంలో ప్రదీప్ కు ఉన్న టాలెంట్ ఏంటో ఆ సినిమా చూపించింది. తన బాడీ లాంగ్వేజ్ కు తగ్గట్టుగా కథను రాసుకుని, దాన్ని తెరకెక్కించే విధానం ప్రేక్షకులకు బాగా నచ్చింది. అందుకే ఇప్పుడు మళ్ళీ ఆయన మెగా ఫోన్ పడితే చూడాలని ఆశపడుతున్నారు. లేటెస్ట్ గా అందుతున్న సమాచారం ప్రకారం ప్రదీప్ రంగనాథన్ మళ్ళీ ఏజీఎస్ బ్యానర్ లో సినిమా చేయబోతున్నాడు. లవ్ టుడే సినిమాను నిర్మించింది కూడా వీరే కావడం విశేషం. ఈ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ మళ్ళీ రిపీట్ కాబోతోంది. ఈ సినిమాలో కూడా ప్రదీప్ హీరోగా నటిస్తూనే, దర్శక త్వం బాధ్యతలు కూడా చేపట్టబోతున్నాడు. సాధారణంగా దర్శకులు హీరోలుగా మారిన తర్వాత డైరెక్షన్ వైపు చూడటం చాలా అరుదు.

నటనలో వచ్చే క్రేజ్, రెమ్యూనరేషన్ చూసి అక్కడే సెటిల్ అయిపోతారు. కానీ ప్రదీప్ మాత్రం అలా కాకుండా మళ్ళీ కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం బాధ్యతలు తీసుకోవడం నిజంగా సాహసమే. తన విజన్ ను తానే స్వయంగా తెరకెక్కిస్తే అవుట్ పుట్ ఇంకా స్ట్రాంగ్ గా ఉంటుందని ఆయన నమ్ముతున్న ట్లున్నాడు. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని, 2026లో ఈ సినిమాను విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారని టాక్. లవ్ టుడే లాంటి మ్యాజిక్ ను మరోసారి రీ క్రియేట్ చేయడానికి ప్రదీప్ సిద్ధమవుతు న్నాడు. వరుసగా నటుడిగా హిట్లు కొట్టిన ప్రదీప్, ఈసారి దర్శకుడిగా ఎలాంటి సంచలనం సృష్టిస్తాడో చూడాలి.



టాలీవుడ్ నటి రాశి సింగ్ తీవ్రమైన శైలి మరియు విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది